జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 25 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 109 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ఏకాదశి - 20:11:53 వరకు నక్షత్రంస్వాతి - 16:30:01 వరకు కరణంవణిజ - 07:10:44 వరకు, విష్టి - 20:11:53 వరకు పక్షంశుక్ల యోగంశివ - 10:53:05 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సర్ ప్రక్రియలో పేరు తొలగింపు
### రేషన్ నిరాకరణపై సుప్రీం ఆశ్చర్యం

న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర

మిగతా12లో..

## లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు భూసేకరణ
### భూములను పరిశీలించిన పరిగి, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు

వికారాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక ముందడుగు పడింది. ఈ పథకంలో భాగంగా నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పక్రియను అధికారులు ప్రారంభించారు. సయ్యద్‌పల్లి

మిగతా 2లో..

### తుంగభద్ర జలాల్లో తెలంగాణకు
# అన్యాయం

- కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి
- ఆర్డీఎస్, తుమ్మిళ్ల ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి
- నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది
- కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటమే
- సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి,

మిగతా 2లో..

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇవాళ జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, బీఎల్‌ఏలు, సర్పంచ్‌లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం
- పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
- బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం
- సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
- జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ ఘాటు హెచ్చరిక

హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని,

మిగతా 2లో..



## తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు

హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో

మిగతా 2లో..

### తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం
# బోనాల పండుగ

- గతంలో ఒకే కార్పొరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు
- ఈ యేడు మూడు కార్పోరేషన్ల పరిధిలో నిర్వహణ
- అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యాల కల్పనతో పటిష్ట చర్యలు చేపట్టాలి
- ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయింపు



హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ గారు బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్‌ఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్/బీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక,

మిగతా 12లో..

## వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు
### ప్రధాని మోడీని ఆహ్వానించిన ఇరాన్



న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ దివంగత ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జులై 5 నుంచి 9వ తేదీ వరకు

మిగతా 2లో..

## నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు
### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ,జూన్24(ప్రజాజ్యోతి): నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం

మిగతా 2లో..




## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అవసరం

- కమిషనర్ రాజలింగు





**మందమర్రి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సూచించారు. అదాని సంస్థ ఆధ్వర్యంలో టోల్ గేట్ సమీపంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా మొక్కలు నాటి, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో పచ్చదనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాజలింగు, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ సునీల్ వానిస్, ఎన్.హెచ్.ఏ.ఐ. డిప్యూటీ మేనేజర్ సౌరబ్ రంజన్, రెసిడెంట్ ఇంజనీర్ మహేష్, హార్టికల్చర్ నిపుణులు తిరుపతి, అదాని సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను కమిషనర్ అభినందించారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన



**జన్నారం, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్)ప్రక్రియపై జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం రోజున తహశీల్దార్ బక్కయ్య సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు ,మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బక్కయ్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం యొక్క ఉద్దేశము, విధివిధానాలు, అమలు తీరు, మరియు ఓటరు జాబితాల పరిశీలనలో అనుసరించాల్సిన విధానాలపై సమగ్రంగా వివరించారు. పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని తెలిపారు. బూతు లెవల్ అధికారులకు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు సిబ్బంది సహకారం అందించి సర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు

## పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 24, జూన్ (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేరడిగొండ పీహెచ్‌సీని సందర్శించిన ప్రత్యేక కలెక్టర్ రాజీవ్ హన్మంతు







- పల్స్ పోలియో, సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

**నేరడిగొండ, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) బుధవారం ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక కలెక్టర్ రాజీవ్ హన్మంతు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో రానున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు సకాలంలో ఇమ్యునైజేషన్ (టీకాలు) వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) చంద్రశేఖర్, తహశీల్దార్ (ఎంఆర్ఓ) ఎండీ అబ్దుల్ కలీం, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సద్దాం, హెచ్ఈఓ పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు సంతోష్, స్వర్ణలత, అసిస్టెంట్ బాపూజీ, ఫార్మాసిస్ట్ అరుణ్ కుమార్, ఏఎన్ఎం పవార్ అమ్మిబాయి, ఆశా కార్యకర్త జయమ్మ మరియు పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలు ఇస్తున్న పునరావాస కేంద్రాలు..



- బాధితులను పునరావాస కేంద్రాలకు చేర్పించాలి..
- కుటుంబ సభ్యులు ముందుకు రావాలి
- గుడిహత్నూర్ ఎస్ హెచ్ వో శ్రీకాంత్

**గుడిహత్నూర్ జూన్ 24, (ప్రజా జ్యోతి) :** గంజాయి వ్యసనాలకు గురవుతున్న బాధితులకు అవగాహన కల్పిస్తూ.. వారిలో కొత్త జీవితం తీసుకు వచ్చేలా చొరవ చూపుతున్న పునరావాస కేంద్రాల కృషి సత్ఫలితాలు సాధిస్తున్నాయని గుడిహత్నూర్ ఎస్ హెచ్ వో ఎల్. శ్రీకాంత్ అన్నారు. బాధితులను పునరావాస కేంద్రాలకు చేర్పించడంలో కుటుంబ సభ్యులు ముందుకు రావాలనీ ఆయన కోరారు. గుడిహత్నూర్ మండలంలోని ముత్నూరు తండాకు చెందిన ఓ వ్యక్తి గంజాయి వ్యసనానికి గురికాగా, పోలీసుల చొరవతో పునరావాస కేంద్రంలో చికిత్స పొందాడు. ప్రస్తుతం అతను గంజాయి, మత్తు పదా ర్థాల వ్యసనాన్ని పూర్తిగా విడిచిపెట్టి కుటుంబ సభ్యు లతో కలిసి సాధారణ జీవనం గడుపుతున్నాడు. బుదవారం మహిళా పోలీస్ సిబ్బంది అతని ఇంటిని సందర్శించారు. బాధితుడి కుటుంబ సభ్యులతో పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ వో మాట్లా డారు. గంజాయి వ్యసనం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, అయితే సరైన సమయంలో చికిత్స, కౌన్సెలింగ్ అందితే వ్యసనాల నుంచి బయటపడటం సాధ్యమేనని ఆయన పేర్కొ న్నారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల బారిన పడిన వారి గురించి తెలిసిన ప్రజలు, తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించి వారిని సకాలంలో పునరావాస కేంద్రాలకు చేర్పించేలా సహకరించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి వ్యసనాల బారిన పడిన వారి క్షేమాన్ని కోరుతూ వారికి కొత్త జీవితాన్ని అందించేందుకు సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తు న్నాయనీ, బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నాయని చెప్పారు.

### పలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకై

# సాధారణ సమావేశంలో తీర్మానం

- మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక



**ఖానాపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పురపాలక సంగం పరిధిలోని 12 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తీర్మానించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక తెలిపారు ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జూన్ మాసపు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ సమావేశ కార్యక్రమం ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి కోతులను పట్టించి నిర్మల్ లోని అడవి శాఖ పునరావాస కేంద్రనికి పంపుట గురించి, వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు ఏర్పడకుండా కాలనీలలో ఫాగింగ్ స్ప్రే బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించుట, ప్రధాన రహదారి ఎన్టీఆర్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు రోడ్డు మీద ఉన్నటువంటి గుంతలను తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చేస్తామని తీర్మానించారు వార్డులలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టుట కూలిపోయిన పాత మురికి కాలువల మరమ్మత్తులు, గోదావరి నది తీరం వద్ద మహిళలు వృద్ధులు ప్రజల కోసం శాశ్వత వాటర్ షవర్లు ప్లాట్ ఫామ్ లను నిర్మించుట గురించి నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు అన్ని వార్డులలో లేనటువంటి విద్యుత్ స్తంభాల స్థలంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు,అలాగే ఖానాపూర్ పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాల పైన జూన్ మాసపు మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశ కార్యక్రమంలో చర్చించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్ కౌన్సిలర్స్ తిరుమల గంగాధర్ ,తాళ్లపల్లి రాజగంగన్న సాజియా బేగం జమాల్ గుమ్ముల ఆనంద్ కుమార్ మేష పోసాని నిమ్మల రామేష్ బొప్పరపు సత్యవతి బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ చిన్నం సత్యనారాయణ ,తొడసం ఇందిరా మున్సిపల్ మేనేజర్ సురేందర్ మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్‌లో నిర్లక్ష్యంపై అధికారుల వైఖరిపై తాసిల్దార్‌కు మైనార్టీల ఫిర్యాదు



**ఖానాపూర్, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణ పరిధిలో సుమారు 500 మంది ఓటర్ల మ్యాపింగ్ పని ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు, మతపెద్దలు ఆరోపించారు. ఈ మేరకు స్థానికతహసీల్దార్ సుజాత రెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు పోలింగ్ స్టేషన్ నెం. 242కు చెందిన ఎస్. రాజు పి.ఎస్. నెం. 236కు చెందిన రామలక్ష్మి ఓటర్ల మ్యాపింగ్ పనిని పూర్తిగానిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు "మాకు సంబంధం లేదు, మేము ఆ పని చేయము" అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ విషయమై ప్రతినిధులు సంబంధిత సూపర్వైజర్ కిషన్‌ను సంప్రదించి పెండింగ్ మ్యాపింగ్ పనిపై వివరణ కోరగా, "నాకు దీనితో ఎలాంటి సంబంధం లేదు, ఈ విషయమై నన్ను ఎవరూ సంప్రదించవద్దు" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారులు ఈ విధంగా స్పందించడం విచారకరమని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎంత శాతం మ్యాపింగ్ పూర్తయిందనే వివరాలను కూడా అధికారులు వెల్లడించడం లేదని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఓటర్ల మ్యాపింగ్ పనిలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది ఓటర్ల మ్యాపింగ్ పనిని పూర్తి చేయడానికి వెంటనే ప్రత్యేక ఉద్యోగిని నియమించాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందులో జమా మస్జీద్ అధ్యక్షులు జహీర్ అహ్మద్, దారుల్ ఉలూమ్ పెద్దలు షాహిద్ మౌలానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది ఎస్.కె. షబ్బీర్ పాషా, కో-ఆర్డినేటర్ అఫ్రోజ్, మొహమ్మదియా మస్జీద్ మౌలానా అతీక్ ఉద్దీన్ సూఫీ, అలం ఖాన్, జియా ఉల్ హాక్, మొహసీన్, వాసే ఖాన్ వివిధ మస్జీద్ కమిటీ సభ్యులు తదితరులులు పాల్గొన్నారు.

## విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ



**జన్నారం, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** రైతు వేదికలలో ఏర్పాటు చేసిన విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ అన్నారు. మండలంలోని పొనకల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను బుధవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన ఏడు బోనస్ వరి రకాలను రైతుల కోసం రైతు వేదికల యందు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఇట్టి రకాలను సాగు చేసి బోనస్ పొందవచ్చు అని తెలిపారు. వర్షాభావాల పరిస్థితుల దృష్ట్యా రైతులు పప్పు దినుసులు, నూనె పంటలు,ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, పంట మార్పిడి చేస్తే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. నానో యూరియా మరియు నానో డీఏపీ కూడా అందుబాటులో ఉన్నాయి. విత్తనాలు తీసుకున్న తర్వాత రైతులు ఖచ్చితంగా రసీదు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఇంధనపెల్లి, మురిమడుగు, రేండ్లగూడ, పొనకల్ గ్రామాల్లోని ఎరువుల,విత్తన డీలర్ల దుకాణాలను తనిఖీలు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సయ్యద్ అక్రముల్లా, కొడిమ్యాల దివ్య, కాంద్రపు లవన్, డీలర్లు వివిధ గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించిన ఏవో రాజశేఖర్ రెడ్డి



**దిలావర్ పూర్, జూన్ 24, (ప్రజాజ్యోతి) :** ఈరోజు గుండంపల్లి రైతు వేదికలో విత్తన మేల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రమణారెడ్డి ప్రారంభించడం జరిగింది, ప్రభుత్వం నిర్దేశించిన 7 సన్న రకాల వడ్లులో నాలుగు రకాలు స్వల్పకాలిక రకాలైన కంది పెసర మినుముసోయాబీన్ కూరగాయ విత్తనాలు మరియు ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ ఫామ్ ప్రదర్శించి రైతులకు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి జైపాల్,విత్తన డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ విజేతను సన్మానించిన ఎమ్మెల్యే



**నేరడిగొండ, జూన్ 24 (ప్రజా జ్యోతి):** మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన సబ్లె సురేందర్ ఇటీవలే విడుదలైన 'అగ్నివీర్' ఫలితాల్లో ఉద్యోగం సాధించి స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్.. సురేందర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సేవకు ఎంపికైన యువకుడు సురేందర్ గ్రామానికి, నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చాడని కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదలతో భవిష్యత్తులో సురేందర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొని సురేందర్‌ను అభినందించారు.

## నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు




**సోనాల, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రత్నాకర్ రావుకు, మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కన్వీనర్ గాజుల పోతన్న మాట్లాడుతూ... మండలంలో పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన ఎంపీడీవో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధి హామీ పనులు, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో, అధికార యంత్రాంగానికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోనాల కాంగ్రెస్ కన్వీనర్ గాజుల పోతన్న, డిసిసి కార్యదర్శి చౌహాన్ హరి సింగ్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జుంగాల భోజన్న, మునేశ్వర్ సోమన్న, నాయకులు సంగ్రామ్, మడవి భీమ్రావు, షేక్ మహమూద్, పాటిల్ భీమరావు, సుదర్శన్, దేవ్ రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్



**జన్నారం, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కలమడుగు గ్రామంలో గల రామ్ నాయక్ తండాకు చెందిన రాయమల్ల రాజవ్వకు చెందిన మేక విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. షార్ట్ సర్క్యూట్‌కు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తండాలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎలాంటి రక్షణ కంచెలు లేకపోవడంతో తన 15 వేల రూపాయల విలువైన మేక మృతి చెందిందని రాజవ్వ తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తాను ఆర్థికంగా నష్టపోయానని, తక్షణం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఇప్పటికే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పలు రైతుల పశువులు మృతి చెందాయని ఆరోపించారు. భవిష్యత్తులో మనుషులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరగకముందే మండలంలోని అన్ని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ విద్యకు ప్రాధాన్యత

-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : 24 జూన్ (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో పలు అభివృద్ధి సామాజిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మఇల్లు గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు





పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.అనంతరం తూడుకుర్తి గ్రామానికి చెందిన బాలపీరు కుమార్తె,నాగేంద్రం కుమార్తె ప్రతానం కార్యక్రమాల్లో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపీపీఎస్ పాఠశాల భవనాన్ని సందర్శించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రీమీణ ప్రాంతా విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.
కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ కర్ణాకర్,డిప్యూటీ సర్పంచ్ వెంకటయ్య,మాజీ ఎంపీపీ కోటయ్య, ఇంద్రారెడ్డి,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట

-ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జూన్ 24 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దేవాలయ నిర్మాణానికి సంబంధించి భూమి కేటాయింపుపై స్థానికులతో కలిసి స్థలాన్ని పరిశీలించి అవసరమైన





చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు చేసి,అనంతరం గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠశాల యూనిఫామ్‌లు,షూస్ పంపిణీపై విద్యార్థులను అడిగి తెలుసుకుని,విద్యార్థులకు నాణ్యమైన విద్య,అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాము,ఉప సర్పంచ్ రేణుక,వార్డ్ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. .

## యువతే దేశ భవిష్యత్తు.. విద్యార్థుల సమస్యలపై గళమెత్తాలి

- నీట్ లీకులు, పరీక్షల రద్దులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత
- విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం చెలగాటం

వనపర్తి, జూన్ 24 (ప్రజాజ్యోతి):
దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థుల సమస్యలను విస్మరిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మన్, వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ "ఛాత్రోన్ కి గుంజ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీట్ సహా పలు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల రద్దులు, ఉద్యోగ నియామకాలలో జాప్యం, పెరుగుతున్న నిరుద్యోగం కారణంగా యువత తీవ్ర నిరాశకు గురవుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. లక్షలాది ఖాళీ ఉద్యోగాలు ఉన్నప్పటికీ నియామక ప్రక్రియలు ముందుకు సాగకపోవడం ఆందోళనకరమన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తు కోసం విద్యార్థుల గొంతుక దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించాలని, అదే "ఛాత్రోన్ కి గుంజ్" లక్ష్యమని పేర్కొన్నారు. పోటీ పరీక్షల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం బాధాకరమన్నారు. ఎస్ఎస్‌సీ, యూపీఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కష్టాన్ని ప్రశ్నాపత్రాల లీకులు వృథా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఐఐటీలు, ఎయిమ్స్, ఐఐఎంలు, యూజీసీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు పునాది పడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, క్రీడా విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, బి.కృష్ణ, ధనలక్ష్మి , సుఖేందర్ రెడ్డి, వాల్య నాయక్, శరవంద్, పాండు సాగర్, నందిమల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# పుట్ట గొడుగుల్లా... అక్రమ వెంచర్లు.!

- డిటిసిపి తోక పేర్లతో వెంచర్లు
- మున్సిపాలిటీకి 10% జాగా ఏదో ఒక మూలాన ఇస్తున్నారు..!
- ఎల్ పి నెంబర్లతో మోసం
- పూర్తిస్థాయిలో డిటిసిపి నియమాలు ఎక్కడ అమలు కావడం లేదు..?
- 15% మార్టిగేజ్ నామ మాత్రమే
- చోద్యం చూస్తున్న డిటిసిపి... డిపిఓ స్థాయి అధికారులు

నాగర్ కర్నూల్ జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో డిటిసిపి అప్రూవల్ అంటూ... ప్రజలకు మోసం చేస్తూ.. ప్లాట్లు క్రయవిక్రయాలు జరుపుతున్న సంబంధిత జిల్లా డిటిసిపి అధికారి, పట్టణ టి పి ఓ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. నాలా పర్మిషన్ తీసుకొని.. డి టి సి పి అప్రూవల్ అంటూ ఎల్పీ తీసుకొని ప్రజలకు అన్ని అప్రూవల్ కాకుండానే ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా డిటిసిపి ప్రకారం నాలా పర్మిషన్.. తీసుకోవడంతో పాటు



డిటిసిపికి నమోదు చేసుకోవడం అన్ని దస్త్రాలు సరిగా ఉంటే డిటిసిపి ఎల్పీ నెంబర్ ఇవ్వడం జరుగుతుంది.... తదుపరి నామ్స్ ప్రకారం వెంచర్దారుడు వెంచర్లో 10 శాతం మున్సిపాలిటీకి స్థలం ఇవ్వగా ఉన్న ప్లాట్ లలో 15% మార్టిగేజీ చేసి...ఖయావిక్రాలు జరపాలి... అలాంటి ఏమి పట్టించుకోకుండా నామమాత్రంగా ఎల్పీ పర్మిషన్ తీసుకొని వెంచర్ లో ఎలాంటి అభివృద్ధి పనులు బ్లాక్ టాప్స్ వాటర్ ట్యాంక్స్.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైటింగ్ సిస్టం అన్నీ సవ్యంగా ఉంటేనే క్రయవిక్రాలు జరపాలని నియమ... నిబంధనకు తూట్లు పొడుస్తూ, యథేచ్ఛగా వాళ్ళ వ్యాపారాలు కొనసాగిస్తున్న సంబంధిత టౌన్ డిపిఓ అధికారి గాని డిటిసిపి జిల్లా స్థాయి అధికారి గాని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు అధికంగా ఉన్నాయి. రెండు సంవత్సరాలలోపుల ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు వెంచర్లు చేయకపోతే రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసే అధికారం డి టి సి పి అధికారులకు ఉంటుంది. అదే మాదిరిగా అచ్చంపేట పట్టణంలో లింగాల్ రోడ్డు, అల్కపల్లి రోడ్డు, లింగవరం రోడ్డులో ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇష్టానుసారంగా రోడ్ల నియమ నిబంధనలు పాటించకుండా వెంచర్లు చేయడమే లక్ష్యంగా అక్రమ వ్యాపార దారులు.. ప్రజలను నమ్మించి... అదే క్రమంలో ప్రజలకు మోసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదే మాదిరిగా ఇష్టానుసారంగా రేట్లు నిర్ణయించి దర్జాగా సొమ్ము చేసుకుంటున్నారని.. సామాన్య మానవునికి ప్లాట్లు లేని స్థితిలో డెవలపర్స్ తయారయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాన్యుడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని వాపోతున్నారు. ఇలాంటి అక్రమ వెంచర్లను సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త కొత్త వెంచర్లకు ఎలాంటి పర్మిషన్లు లేకుండా మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఇవ్వడం కోసమెరుపు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వాయిదా వేయాలి

-జిల్లా పీఆర్‌టీయూ నాయకుని డిమాండ్

నాగర్ కర్నూల్ : జూన్ 24 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడానికి ఉపాధ్యాయ వర్గం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని,ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని పీఆర్‌టీయూ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.విద్యా సంవత్సరం ఇప్పుడే ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని,సాధారణంగా జూలై నెలాఖరు నాటికి విద్యార్థుల నమోదు సంఖ్యపై పూర్తి స్పష్టత వస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య ఖరారు కాకముందే ఉపాధ్యాయుల సర్దుబాట్లు చేపట్టడం వల్ల పాఠశాల విద్యా ప్రణాళికలు,బోధన అభ్యసన ప్రక్రియ,విద్యా వ్యవస్థ స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని,విద్యార్థుల ప్రయోజనాలు,నిరంతర విద్యాభ్యాసం,విద్యా వ్యవస్థ సమర్థ నిర్వహణ దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల నమోదు ప్రక్రియ పూర్తై ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వచ్చిన అనంతరం ఉత్తర్వుల అమలుపై పునరాలోచించాలని జిల్లా పీఆర్‌టీయూ గౌరవ అధ్యక్షులు ఆమరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు,లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి సంయుక్త పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం చేపడుతున్న సర్దుబాటు నిర్ణయం ఉపాధ్యాయుల మనోభావాలను,ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు.గత విద్యా సంవత్సరంలో ఉన్న ఖాళీలతో పాటు ఈఏడాది ఆగస్టు నెల వరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల స్థానాలను భర్తీచేయాలన్నారు.
మెడికల్ లీవ్,మెటర్నిటీ లీవ్,ఉన్నత విద్య కోసం సెలవుపై వెళ్లే ఉపాధ్యాయుల స్థానాలకు ముందే జాబితా రూపొందించి,విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా తాత్కాలికంగా ఏర్పాట్లు చేయాలని,తరగతి బోధనలో అంతరాయాలను నివారించడం,విద్యార్థుల దీర్ఘకాలిక విద్యా ప్రయోజనాలను పరిరక్షించడం,ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా సర్దుబాటు ప్రక్రియ ఉండాలని,ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జీవో నెం.25 నిబంధనలను సవరించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

-ఇందిరమ్మ గృహ ప్రవేశంలో మంత్రి జూపల్లి

నాగర్ కర్నూల్ : జూన్ 24 (ప్రజా జ్యోతి)
అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ లతో,ఆయురా రోగ్యాలతో జీవించాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలి విడతలో వర్గం,రాజకీయ అనుబంధం చూడకుండా ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని అన్నారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందని నిర్మాణం






మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని గంట్రావుపల్లి,చెన్నపురావపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషా 22,500 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని,ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించడం జరిగిందని,రెండవ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేయడం జరిగిందని,కులం, చేపడుతున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని,పేదల సొంతింటి కలను సాకారం
చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని అన్నారు.

## సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

భరోసా కేంద్రం సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అన్ని శాఖల సమన్వయం అవసరం
మహిళలు, చిన్నారుల రక్షణలో భాగస్వామ్య శాఖల పాత్ర కీలకం

నారాయణపేట ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పాల్గొని మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింస, వేధింపులు, లైంగిక దాడులు మరియు ఇతర నేరాల బాధితులకు తక్షణ సహాయం, రక్షణ, పునరావాసం, కౌన్సెలింగ్ మరియు న్యాయ సహాయం అందించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. బాధిత మహిళలు మరియు చిన్నారులకు అందిస్తున్న సేవలను మరింత బలోపేతం చేయడం సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, బాధితులకు సమగ్ర సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. బాధిత మహిళలకు చిన్నారులకు తక్షణ సహాయం చేయడంలో సంబంధిత శాఖలకు ఎలాంటి సమస్యలు వస్తున్నాయా అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. భరోసా సెంటర్ కి వచ్చిన బాధితులకు మెడికల్, లీగల్, CWC అధికారుల దగ్గర కు పంపించకుండా వారి వద్దకే అందరూ వచ్చి న్యాయం చేసే విధంగా చూడాలని తెలిపారు. అలాగే వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రతి నెల రివ్యూ మీటింగ్ నిర్వహించి ఆ నెలలో ఎంతమంది బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి,వారికి అందించే ప్రభుత్వ పరిహారం తదితర విషయాలు గురించి చర్చించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దర్యాప్తు ప్రక్రియలో పోలీసు శాఖతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా న్యాయ సేవల సంస్థ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్, కౌన్సిలర్లు మరియు ఇతర భాగస్వామ్య సంస్థలు సమిష్టిగా పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని పేర్కొన్నారు. బాధితుల కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన కేసుల్లో అత్యంత సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. బాధితుల పునరావాసం, విద్య, వైద్య సహాయం, మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు బాధితులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయగల వాతావరణాన్ని కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు ముందస్తు అవగాహన చేయాలని అలాగే సమాచారం అందితే వెంటనే సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిసిఆర్బీ డీఎస్పీ మహేష్, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, ఎస్ఐ లు బియ్యం & హెచ్ ఓ జయ చంద్ర మోహన్, డి డబ్ల్యూ ఓ రాజేందర్ గౌడ్, సి డబ్ల్యూ సిచైర్మన్ అశోక్ శ్యామల, సి ఐ లు భగవంత్ రెడ్డి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, భరోసా సెంటర్ సిబ్బంది, దర్యాప్తు అధికారులు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## చదువుతోనే భవిష్యత్తు - డ్రగ్స్‌తో కాదు.

మాదకద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్నే నాశనం చేస్తాయి. డ్రగ్స్ వద్దు - ఆరోగ్యం ముద్దు. జిహెచ్ఎం భారతి

నారాయణపేట ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి)
బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో అంతర్జాతీయ మాదకద్రవ్యాలు మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మరియు జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 17 నుంచి 26 వరకు 'నషా ముక్త సప్తాహ్' నిర్వహిస్తున్నట్లు లక్ష్మి కాంత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్,కో-ఆర్డినేటర్ నర్సింహులు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ వలన అనేక







అనర్థాలు ఉంటాయని వాటి వలన కుటుంబాలు నాశనమైతాయని పోషకాలు లేదా శరీరానికి అవసరమైన ఆహార పదార్థాలు కాకుండా ఒక జీవి శరీరంలోనికి ప్రవేశించినప్పుడు దానిపై జీవక్రియ ప్రభావము చూపించే రసాయన పదార్థాన్ని డ్రగ్ అని తెలియజేశారు ఈ డ్రగ్ పీల్చడం ఇంజక్షన్ ద్వారా తీసుకోవడం పొగ తాగడం మింగడం చర్మం పై ప్యాచ్ ద్వారా గ్రహించడం నాలుక కింద ఖర్చు కోవడం వంటి మార్గాల ద్వారా సేవించడం జరుగుతుందని తెలియజేశారు డ్రగ్స్ రెండు రకాలు ఒకటి సహజమాదకద్రవ్యాలు రెండు సింథటిక్ డ్రగ్స్ ఉంటాయని డ్రగ్స్ వాడటం వల్ల శరీరంలో మెదడు పైన గుండె పైన ఊపిరితిత్తుల పైన కాలేయం పైన మూత్రపిండాల పైన అధిక ప్రభావం చూపి ప్రమాదానికి దారి తీయవచ్చు అని తెలియజేశారు డ్రగ్ నుండి మీ స్నేహితులు కుటుంబ సభ్యులు పాఠశాలలు కళాశాలలు సమాజాన్ని రక్షించడానికి 1908 కాల్ చేయండి మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రభుత్వ సంస్థల సహకారంతో మన ప్రభుత్వము యావత్ తెలంగాణ ప్రజలను చైతన్యవంతులుగా చేస్తుంది. ఇది ఒక నిరంతర ప్రక్రియ డ్రగ్ మహమ్మారిని రాష్ట్రం నుండి తరిమి కొట్టడం డ్రగ్ బారిన పడిన ఆఖరి వ్యక్తిని కూడా డ్రగ్ నుండి విముక్తి కలిగించడమే తెలంగాణ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశము మదక ద్రవ్యాలు మన వర్తమానాన్ని దెబ్బతీసి మన భవిష్యత్తును నాశనం చేస్తాయి మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తులను కుటుంబాలను సమాజాన్ని బలహీనపరుస్తుంది అందువల్ల ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు వచ్చి మాదకద్రవ్యాల నుండి తెలంగాణను రక్షించడానికి ఐక్యంగా ఉండాలని తెలియజేశారు తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో ప్రహరీ క్లబ్బు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీల యొక్క ప్రధాన లక్ష్యం రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాలపై డిమాండ్ తగ్గించడం అదనంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని హైస్కూల్లో ప్రహరీ క్లబ్బు ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది దీని ద్వారా విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరంగా ఉంచడం విద్యాసంస్థ సమీపంలో మదకద్రవ్యాల పూర్తిగా నిషేధించడం లక్ష్యంగా ఉంది అని తెలియజేశారు విద్యార్థుల చేత మాదకద్రవ్యాల పై ప్రతిజ్ఞ చేయించి పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ నర్సింలు రఘురాం రెడ్డి వెంకటేష్ మంగళ నిర్మల శశిరేఖ శిరీష శ్రీదేవి సంగీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు ధానోపాధ్యాయురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్

## వైభవంగా కొనసాగినకాసిం సాబ్ పీర్లసవారివేడుకలు.

నారాయణపేట ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి)
నారాయణపేట మండలం పరిధిలోని జాజాపూర్ లో మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల పండుగ ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతున్నాయి.బుధవారం తెల్లవారుజామున కాసింసాబ్ సవారి ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగాయి. మంగళవారం పీర్లకు తమ తమ మొక్కుబడులను చెల్లించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి పీర్ల కు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులు పీర్ల పండుగ ఉత్సవాల్లో భాగంగా పీర్ల మసీదు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను గొర్లను బలి ఇచ్చి తమ తమ



మొక్కుబడులను తీర్చుకున్నారు తెల్లవారుజామున కాసిం సవారి గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ పేర్లకు నీరు పోసి తమ తమ భక్తిని చాటుకున్నారు.పీర్లను మసీదులో ప్రతిష్టించిన అనంతరం తమ తమ మొక్కుబడులను తీర్చుకొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 3వ వార్డులో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం..

**- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు..**



**పరకాల జూన్ 25 (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు గడ్డంవాడ కాలనీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం పూర్తికావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గత 13 సంవత్సరాలుగా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, రోడ్లు దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం సమస్యలకు పరిష్కారం లభించిందని కాలనీవాసులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యుడు పొరండ్ల సంతోష్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో వార్డులో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ కృషి చేస్తున్నారని అన్నారు. 3వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న స్థానిక కౌన్సిలర్ పొరండ్ల మౌనిక వేణు సేవలను అభినందించారు. రోడ్డు నిర్మాణం పూర్తైన సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సూర్నేని స్వామిరావు, యాపశెట్టి సమ్మన్న, ఓంకారం శ్రీధర్ రాజు, రావుల అశోక్, గడ్డం రాజు, గడ్డం దేవేందర్, బాసాని సుమన్, శ్రీరాముల రాజేష్, గడ్డం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ఓటరు జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఇల్లందు క్లబ్ హౌస్ నుండి కలెక్టరేట్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహణకు ఓటరు జాబితా సమగ్రంగా , పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు హ్ట్జాం://ఌశేవతీం.వఎఱ.స్త్రశీఱ.ఱఅ లో తమ పేర్లను తనిఖీ చేసుకోవాలని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా అలాగే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు సంబంధించిన వివరాలకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం ఎంత ముఖ్యమో అనర్హులను ఓజరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎఎస్పీ నరేష్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, అన్ని శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్‌లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం





**రఘునాథపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ నేతృత్వంలో వెల్ది మోడల్ స్కూల్‌లో ఈరోజు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ పోలీసు బృందాన్ని స్వాగతించి, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తి వేగంగా పెరుగుతోందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక సమస్యలు, చదువుపై దుష్ప్రభావాలు, కుటుంబ మరియు సామాజిక ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని, చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లను సద్వినియోగం చేసుకోవాలని, పార్టీ వాడకం ఒక వ్యసనంగా మారకూడదని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, కట్టా రాజు, మల్లం శ్రీధర్, రుద్రమదేవి, వినీల, జయశ్రీ, సౌజన్య ప్రియ, శశికుమారి, వసంత మాధురి, రవి, శ్రీను, బాలరాజు, పీఈటీ రాజయ్య, గుగులోత్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**హసన్‌పర్తి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యం కల్పించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ఈగిల్ దళం ఆధ్వర్యంలో,

**నాగారం పాఠశాలలో అవగాహన సదస్సు**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

సదస్సుకు హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్, ఎస్సై గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ జీవిత నిర్మాణానికి కీలకమని, ఈ వయసులో మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వాటి విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవితం గడపాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి**





**రఘునాథపల్లి, జూన్ 24(ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, అంతర్జాతీయ మాతక ద్రవ్యాల్లో నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని, మిషన్ పరివర్తన నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళలు పిల్లలు వయోవృద్ధులు దివ్యాంగుల, మరియు వయోవృద్ధులు శాఖ జనగామ జిల్లా సంక్షేమ అధికారి అడిషనల్ కలెక్టర్ బెన్షాలోమ్ ఆధ్వర్యంలో, జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన, మాదక ద్రవ్యలు వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలను యువతకి, బాలబాలికలకి తెలియజేయడం వల్ల గ్రామస్థాయిలో మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో మాదకద్రవ్యాల రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మించుటకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. బాలల పరిరక్షణ అధికారి స్వప్న రాణి మాట్లాడుతూ,మత్తు పదార్థాల వల్ల పిల్లలు వారి భవిష్యత్తుని అంధకారమయం చేసుకోకుండా ఎవరైతే గంజాయి గుట్కా మద్యం సిగరెట్స్ వంటి అలవాట్లు కలిగి ఉన్నాయి వారిని వెంటనే గుర్తించి 1908 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుటకు సహకరించవలసిందిగా కోరడం జరిగింది. బాలబాలికలు వ్యక్తుల నుండి ఎటువంటి దురల్లవాట్లను చేసుకోకుండా తల్లిదండ్రులు టీచర్స్ చెప్పే మంచి విషయాలను క్రమశిక్షణ అలవర్చుకొని నడుచుకోవాలని కోరారు మత్తు పదార్థాలు సేవించేవారు, వారి లక్షణాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం ఈ ఉద్యమంలో పాలు పంచుకొనుటకు గాను ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ బాలల పరిరక్షణ అధికారి స్వప్న రాణి, మాదకద్రవ్యాల కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రభాకర్ అంగన్వాడీ టీచర్స్ కవిత రేణుక, జ్యోతి, సెంట్ ఆల్ఫోన్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఆరోగ్యమ్మ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలతో పాటు

# పారిశుద్ధ్యం, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, క్రీడా సదుపాయాలు, ప్రయోగశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా 6వ, 7వ తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల పఠన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారో, చదివే నైపుణ్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకుంటూ ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పర్యవేక్షించి, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, ఆవరణను పూర్తిగా శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సాయంత్రానికి శుభ్రత పనులు పూర్తి కావాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన కలెక్టర్, వంటశాల నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కట్టెలతో వంట చేయడాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన, సురక్షితమైన వంట విధానాలను పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, గణిత శాస్త్ర ప్రయోగశాల, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక జీవశాస్త్ర ల్యాబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ల్యాబ్‌ల అభివృద్ధికి అవసరమైన కంప్యూటర్లు, పరికరాలు ఇతర సదుపాయాలు ఏవైనా అవసరమైతే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి, సమర్పించాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో టేబుల్ టెన్నిస్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, ఆటల గదిలో చెస్, క్యారమ్ బోర్డులను సక్రమంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా వాలీబాల్, ఖోఖో వంటి క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. విశాలమైన ప్రాంగణం కలిగిన ఈ పాఠశాలను జిల్లాలో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గది, ప్రతి విభాగం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శాస్త్రీయ పరిశోధనలలో సమానంగా రాణించే వాతావరణం కల్పించాలన్నారు.

## ఆరోగ్య సూచికలలో ముందుండేలా కృషి చేయాలి


**- ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 24, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,, హనుమకొండ జిల్లాను అన్ని ఆరోగ్య సూచికల్లో ముందంజలో నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ముందస్తు నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనాల నిర్మాణాలు, స్థల సేకరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ ఎంపీకి వివరించారు. జిల్లాలో వైద్య సేవల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై కూడా చర్చించినట్లు తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్‌లో పార్ట్ టైం అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కోఆర్డినేటర్ : ఎస్ సరిత**



**రాయపర్తి, జూన్ 24 ప్రజా జ్యోతి :** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు/జూనియర్ కళాశాలలు (బాలికలు) దుగ్గొండి, రాయపర్తి, పర్వతగిరి, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, వరంగల్ ఈస్ట్ లో 2026–27విద్యాసంవత్సరానికి పార్ట్ టైం బోధనా పోస్టుల భర్తీకి అర్హులైనఅభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ లెక్చరర్లు గణితం–1, ఫిజిక్స్–1, కెమిస్ట్రీ–1, పీజీటీలు బయాలజీ–1, ఇంగ్లీష్–1, టీజీటీ గణితం–1, పోస్టులతో పాటు, డిగ్రీ లెక్చరర్ చరిత్ర–1, మ్యూజిక్ టీచర్–1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులుబయోడేటా,విద్యార్హతల ధృవపత్రాల ను,అటెస్టేషన్ చేసిన పత్రాలతో ఈనెల 25 నుంచి 27 వరకు పని దినములలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు టీ జీఎస్డబ్ల్యూ ఆర్ఎస్/జేసీ(బాలికలు), రాయపర్తిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతోపీజీ,బి.ఎడ్.,టీజీటీ పోస్టుకు డిగ్రీలో 50శాతం మార్కులతో బి.ఎడ్., డిగ్రీ లెక్చరర్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో ఫస్ట్ క్లాస్ పీజీతో పాటుఎస్ ఎల్ ఈ4టి/ఎస్ ఈ టి/పీ హెచ్ డి,మ్యూజిక్ టీచర్ పోస్టుకు ఎస్ఎస్సీతో పాటు ఇండియన్ మ్యూజిక్ లో డిప్లొమాఅర్హతలు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 30న మంగళవారం ఉదయం 10గంటలకుటీజీఎస్డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), రాయపర్తిలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో డెమోకు హాజరుకావాలని తెలిపారు. అభ్యర్థులకు మరింత వివరాలకు 8008003628 ను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, నోట్‌బుక్స్ పంపిణీ




**దేవరుప్పుల బుధవారం 24, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలం చిన్నమదూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆల్ ఇండియా మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, నోట్‌బుక్స్, విద్యా సామగ్రిని పంపిణీ బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైధం జోగేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు కళావతి పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించిన మార్వాడి యువ మంచ్ సభ్యులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## పెంబర్తి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**హసన్‌పర్తి, జూన్ 24(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సుబేదారిలోని క్యాంపు కార్యాలయం లో పెంబర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ ఉపాధ్యక్షుడు తిరుపతి గార్ల, పెంబర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కొయ్యడ సునీల్, గ్రామ సర్పంచి కుమారస్వామి, మండల సర్పంచుల వేదిక అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, మండల సామాజిక మాధ్యమాల బాధ్యుడు బిగుల్లా సురేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాలు వర్గీకరణ ఫలితాలు పొందాలి


**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ కాళేశ్వరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలు చేసి అమరులైన మాదిగ మాదిగ ఉప కులాల బిడ్డలు మనకు అందించిన ఫలితాలే ఈరోజు ఎస్సీ వర్గీకరణ రూపంలో ఉప కులాలకు అందుబాటులోకి వచ్చాయని అందులో భాగంగా మందకృష్ణ మాదిగ గో .టు . విలేజ్ కార్యక్రమం ద్వారా మాదిగలకు విద్యారంగంలో ముందు వరుసలో ఉంచాలని పిలుపుమేరకు ఈరోజు కాళేశ్వరం గ్రామంలో విద్యా పై అవగాహన కల్పించడం జరిగిందనీ అదే విధంగా జులై 7 న కాళేశ్వరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు లేతకరి అవినాష్,నాయకులు గణపతి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రేవూరి దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రా..

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాంబారి సమ్మరావు..**



**పరకాల, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబారి సమ్మారావు హాజరై మాట్లాడారు.. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడంను ఖండిస్తున్నామని, పోచంపల్లి ఫౌండేషన్ పేరుతో ఉమ్మడి జిల్లాలోనే కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది ఒకటి చేసేది ఒకటని, అభివృద్ధిపై చర్చకు దమ్ముంటే రావాలని సంక్షేమ పథకాలపై చర్చించుకుందాం అని, అధికారులు నా మాట వింటలేరని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పారని , కాంగ్రెస్ లోనే వర్గ పోరు ఉందని టిఆర్ఎస్ లొ వర్గ పోరు లేదని తెలియజేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా ఆప్ ను తొలగించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని, ఒక్క బూతుకు ఇద్దరు చొప్పున ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు బండి సారంగపాణి, గురిజేపల్లి ప్రకాష్ రావు, కౌన్సిలర్ వెంకటస్వామి దుంపటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా మొహర్రం

భువనగిరి,జూన్ 24(ప్రజాజ్యోతి): మొహర్రం సందర్భంగా భువనగిరి, పట్టణం లోని ఖాజిమహేల్లా లో ఉన్న బీబీకా ఆలం ను శియా అసోసియేషన్ సభ్యులతో కలిసి సందర్శించి. పూల చాదర్ మరియు,దట్టి ను సమర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ కమెటీ,అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ,కర్బల మైదానం లో ఇమామ్,హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా మొహర్రం ను నిర్వహిస్తారని అన్నారు.ఇస్లాంను ప్రపంచానికి వ్యాప్తింప చేసే సమయం లో హజరత్ మొహమ్మద్ ముస్తఫా,సల్లేల్లాహు అలై హువ సల్లం మనవళ్ళు,కర్బలా మైదానం లో యుద్ధం,జరిగే సమయంలో హసన్ హుస్సేన్ బలి అయ్యారని,వారితో పాటు వారి కుటుంబాన్ని సైతం హత మార్చారని,అన్నారు. హసన్ హుస్సేన్ వారి కుటుంబాన్ని షహీద్ లుగా పరిగనించారని తెలిపారు. వారి బలిదానాన్ని స్మరించుకుంటూ శియా ముస్లిం లు,మాతం నిర్వహిస్తూ తమ రక్తాన్ని చిందిస్తారని



తెలిపారు.అదే విధంగా ప్రపంచ మానవాళికి మార్గదర్శకులు ఇమామ్ కుటుంబం అని అన్నారు. ఈరోజు వాళ్ళ,కుటుంబ సభ్యుల బలిదానం వల్లనే ప్రపంచమంతా ఇస్లాం వ్యాప్తి చెందిందని తెలిపారు.అలాగే యాదాద్రి జిల్లా గ్రామ పంచాయతీ పరిధిలో ని పీర్ల కొట్టాల వద్ద,మరియు భువనగిరి మున్సిపల్ పరిధిలో పీర్ల కొట్టాల వద్ద,గురు వారం జూన్ 25, మరియుశుక్రవారం 26,జూన్ రోజున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి,మొరం మట్టి తొ పాటు లైట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు.అదే విధంగా మొహర్రం ఆశుర, శుక్రవారం 10,వ రోజున 26వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు, జంఖాన్ గూడా ఆశుర్ ఖానా నుండి మాతం ప్రదర్శన, మొదలుకొని బీబీ కా అలావా,వరకు కొనసాగు తుందని,మరియుసాయంత్రం హైదరాబాద్ చౌరస్తా,కర్బల నుండి,7 గంటలకు శియా ముస్లింలు, మాతం ప్రదర్శన ప్రారంభం అయ్యి ఖాజి మహేల్లా ఖాసీం దూల పీర్ల కొట్టం వరకు మాతం నిర్వహిస్తారని దానికి మున్సిపల్ అధికారులు రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని మరియు మాతం కు పోలీసులు భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో,శియా ముస్లిం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రజా హుస్సేన్ ప్రధాన కార్యదర్శి కల్బె హుస్సేన్,ఉపాధ్యక్షులు మహేది హుస్సేన్,సయ్యద్ అద్నాన్ హుస్సేన్ సయ్యద్ అలీ హుస్సేన్ ఆబెది సయ్యద్ హైదర్ హుస్సేన్ ఆబెది సయ్యద్ మీసం సయ్యద్ అలీ మొహమ్మద్ ఎండి నాజిమ్, ఎండి ఉస్మాన్, పల్లెర్ల కుమార్, సత్యం తదిత రులు పాల్గొన్నారు.

## ఇతరులకు చెప్పడమే కాదు.. తానే ఆచరించాడు

### ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని నిరూపించిన ఉపాధ్యాయుడు

తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధర్మారపు వెంకటయ్య తన ఇద్దరి పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకున్న విశ్వాసాన్ని చేతల్లో చూపిస్తూ



పిల్లల అడ్మిషన్ ను ఎంఈఓ బోయిని లింగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనంతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయుడి నిర్ణయాన్ని అభినందించారు. తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించారని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరిగితేనే ప్రభుత్వ విద్య మరింత బలోపేతంఅవుతుంది" అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గొడుగు అబ్బాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పి ఆర్ టి యు తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి శ్రీరాములు,పాఠశాల ఉపాధ్యాయులు మిరియాల మధు, వెంకట్ రెడ్డి,ఏడవ వార్డు మెంబర్ మామిడి రమేష్, వెలేపల్లి గ్రామ సర్పంచ్ భర్త కన్నా రెడ్డి,రామడుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని గుట్టపై శ్రీదేవి-భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో గుట్టపై వెలసిన శ్రీదేవి–భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచి గుగులోతు స్వాతి భాస్కర్,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పవిత్ర మహోత్సవానికి పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కల్యాణోత్సవం



సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి దివ్య కల్యాణం అర్చకులు రామాచార్యులు, లక్ష్మీనాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తమ వంతు సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనే భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.గోవింద నామస్మరణతో గుట్టంతా మార్మోగేలా... స్వామివారి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేద్దాం" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుగులోతు బాలాజీ, కాలు, దేశ, వీరోజి, బద్రు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

### మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి, జూన్ 24(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణ ప్రజలు మతసామరస్యాన్ని పెంపొం దించుకొని,సోదరాభావంతో శాంతియుతంగా కలిసిమెలిసి ఉండాలని భారా ఇమామ్ అసుర్ ఖాన్



లో,దట్టి కట్టిన. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని చౌక్ మజీద్ ముందు,బారా ఇమామ్ అసూర్ ఖాన్ లో మొహరం సందర్భంగా మతసామరస్యం పెంపొందిస్తూ,శాంతి సామరస్యం ప్రజలలో విశ్వాసం నమ్మకం అని భువనగిరి,ప్రాంతం లో గాని దేశంలో గాని హిందూ, ముస్లిం మతాలను సమానంగా,భావిస్తూ ప్రజలంతా ఈ మొహరం పండుగను కలిసికట్టుగా జరుపుకుంటారని దీనివలన ముస్లిం,హిందూ ప్రజలంతా కూడా కలిసిమెలిసి సేవాభావంతో ఉంటారని బర్రె జహంగీర్ అన్నారు.బారా ఇమామ్ అసూర్ ఖాన్ లో దట్టి కట్టే భాగ్యం కూడా లభించడం నాకు సంతోష మని ముస్లిం మైనార్టీ సోదరులందరికీ కూడా మొహరం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం,వ్యక్తపరిచారు ఈ మొహరం పండుగ అనేది ఒక సాంస్కృతి అని సాంప్రదా యమని ప్రతి సంవత్సరం కూడా భువనగిరి పట్టణంలో పీర్లను వీధిలో గుండా ప్రధానం,మార్గాల ద్వారా ఊరేగించడం అందులో ప్రజలంతా మమేకమై ఆ ఆనందంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహభావాన్ని,వ్యక్తపరచడం భువనగిరి ప్రజలు చేసుకున్న ఒక శుభ పరిణామమని ఇది ఇది ఇలాగే గత ఎన్నో సంవత్సరాల నుంచి కొనసాగుతున్న సాంప్రదాయమని వివరించారు ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, హీరేకార్ శ్రీనివాస్, పిట్టల బాలరాజ్, కాల్యా నాగరాజ్, బోయిని బాలయ్య, ఎండి మసూద్, భూషపాక ఈశ్వర్ బాబు, బర్రె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు రక్షణకు ఎన్యుమరేషన్ ఫారం కీలకం: జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్

### ఎన్యుమరేషన్ ఫారంపై రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్

తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి): బిఎల్ఓ ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారం నింపడం ప్రతి ఒక్కరి బాధ్యతని, లేనియెడల ఓటును కోల్పోతారని







జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దయానంద్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం నిజమైన ఓటు హక్కును కల్పించే లక్ష్యంతో, గ్రామాలు పట్టణాల్లో ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారం ను బి ఎల్ ఓ లు తీసుకు రావడం జరుగుతుందని, ఓటు హక్కు కలిగిన వారు ప్రతి ఒక్కరూ, ఈ ఫారం నిబంధనకు లోబడి, పూర్తిస్థాయిలో పూరించి, అధికారులకు సహకరించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ నాయకులు సర్ పై ప్రత్యేకంగా తెలియపరచవలసిన ఆవశ్యకత ఉందని, ఓట్లు తీసివేస్తారని, ఏదో జరుగుతుందని అపోహలో ఉన్నారని, ఇది నిజం కాదని,2002 సెన్సెస్ ప్రకారము, ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ, నిజమైన ఓటు పొందాలని, లక్ష్యంతో, ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, దీన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. సర్ మ్యాపింగ్ చేసిన వారు కూడా ఫారం నింపే అవకాశం ఉందన్నారు. గురువారం నుండి ఈ కార్యక్రమం గ్రామాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు ,బిఎల్ఎ లు రెవెన్యూ అధికారులు సిబ్బంది వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'హైడ్రా' తెచ్చి అయినా... చెరువుల కబ్జాలు కట్టడి చేయండి...!

### – ఆర్డిఓ కి వినతి చేసిన సిపిఐ నాయకులు

మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడకు హైడ్రా ని తీసుకువచ్చి అయినా కబ్జాల పాలైతున్న చెరువులను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం చెరువుల కబ్జాలపై ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గొలుసు కట్టు ఉన్న చెరువులు,అదేవిధంగా శెట్టిపాలెం చిత్రపరక వాగు వరకు ఆనుకొని ఉండి రామచంద్ర గూడెం ఊరుకు ఆనుకొని ఉండి ఇంత విస్తీర్ణం కలిగినటువంటి చెరువు యాదగిరి పెల్లి తాళ్లగడ్డ కట్టవైపు తప్ప చుట్టూ





చెరువులు అన్యాక్రాంతానికి గురి అవ్వటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణానికి ఆనుకొని ఉన్నటువంటి యాదగిరిపల్లి పందిర్లపల్లి చెరువు గతంలో సుమారు 750 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండేదన్నారు.కానీ రోజురోజుకు అన్యాక్రాంతానికి గురి అవుతూ ఉనికి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన చేపట్టడంతో అధికారులు చెరువు చుట్టూ బౌండర్లు ఫిక్స్ చేసి అక్కడక్కడ సిమెంటు కంకరతో కలిపిన స్తంభాలను హద్దులు పెట్టడం జరిగిందన్నారు. దానికి ఆనుకొని ఉన్న రైతులు యాద్గార్ పల్లి,తాళ్లగడ్డ సైడులో ఆ హద్దుల గుర్తులను యంత్రాలతో తొలగించి చెరువు లోపలికి భూములను కబ్జాలు చేయటం జరిగిందన్నారు. బౌండరీ పిక్స్ చేసిన హద్దులను దగ్గర చెరువులకు ఆనుకొని ఉన్న రైతులు చెరువులోనే బోర్లు వ్యవసాయ బావులు తీసి హద్దులు పెట్టుకోవడం జరిగిందన్నారు . ఇది చెగా కజ్జాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎవరు కూడా అడిగే పరిస్థితి లేదన్నారు. హైదరాబాద్ మాదిరిగామిర్యాలగూడకు హైడ్రా తీసుకువచ్చి కబ్జాలను కట్టడి చేయాలన్నారు. గతంలో నల్లగొండ రోడ్డు ఆనుకొని ఆక్రమణకు గురి అయిందని వారన్నారు. దీనిని వెలుగులోకి తీయాలంటే మిర్యాలగూడకు హైడ్రా రావాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చెరువు చుట్టూ బౌండరీలు ఫిక్స్ చేసి చెరువుల చుట్టూ రింగ్ రోడ్డు వేసి దానిని చెరువు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం చెరువు చుట్టూ మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఆనాటి నుండి నేటి వరకు ఆ ఊసును అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని మర్చిపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు నియోజకవర్గం పరిధిలోని చెరువుల కబ్జాలు తొలగించి భూగర్భ జలాలు అడుగంటి పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి ఏ. రామలింగం,రైతు సంఘం నాయకులు జిల్లా కనకయ్య,గూగుల్ యాదగిరి,కృష్ణ, వెంకటయ్య,వెన్నెల వెంకన్న,ఎస్కే షమీం, గువ్వల మట్టయ్య,టి వసంతం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

హాలియా,జూన్24(ప్రజా జ్యోతి) పోషించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి తీరని బాధ కలుగుతుంది.వారిని ఓదార్చడం ఎవరి తరం కాదు.ఇక



ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం పరిస్థితి ఊహాజనితం.హాలియా పట్టణానికి చెందిన బొడ్డుపల్లి విష్ణుమూర్తి మరణించారు. నిరుపేద స్థితిలో ఉన్న ఆ కుటుంబంలో మగదిక్కు లేకపోవడంతో సాంప్రదాయాలను పక్కనపెట్టి కన్న కూతురి తండ్రి అంత్యక్రియలు నిర్వహించి తన భక్తిని చాటుకుంది. కుటుంబ పెద్దను కోల్పోయి,తీవ్ర పేదరికంలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని చూసి యువత చలించి పోయింది. ఆపదలో ఉన్న కుటుంబానికి వివేకానంద సమితి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు,అవసరమైన మందులు అందజేసి తామున్నామంటూ కొండంత భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు నోముల నరేష్, బుగ్గ వరపు శ్రీకాంత్, పొట్టుముత్తు సంతోష్,మురారి శెట్టి నరేష్, వెంకటేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు విద్యా సామగ్రి పంపిణీ

మునగాల, జూన్ 24 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినులకు టెక్స్ట్ బుక్స్, నోట్



బుక్స్, కార్పెట్లు, ఉలెన్ బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిడతల వెంకటేశ్వర్లు (ఎంఈఓ)తో పాటు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత విద్యార్థినులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థినులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. అలాగే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..!

### – ఎక్సైజ్ ఏ ఎస్ పి ఆనంద రెడ్డి

మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ): విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ ఆనంద్ రెడ్డి అన్నారు. బుధవారంమిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో విద్యార్థులకు "డ్రగ్స్



వాడకం – దుష్పరిణామాలు" అనే అంశంపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగాఏ ఎస్ పి ఎస్. ఆనంద్ రెడ్డి, మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్ లు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును డ్రగ్స్ మహమ్మారి నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను క్రమశిక్షణతో నేర్చుకోవాలని, ఎలాంటి వ్యసనాలకులోను కాకుండా చదువుపైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగించే వారు, విక్రయించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల సరఫరా లేదా వాడకంపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్క విద్యార్థి ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జె. రాఘవేందర్ గౌడ్, ఎస్.కె పర్వీన్, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ గౌడ్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూర్య, సంతోష్, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, జానయ్య, స్వామి, మీనా, జంగయ్య, లక్ష్మణ్, భవాని, రేణుక, తనుజ, పేరయ్య, మంగమ్మ, ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది భాస్కర్ మరియు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎల్ఎలకు ఓరియంటేషన్ శిక్షణ

నిడమానూరు ,జూన్ 24(ప్రజాజ్యోతి)ః నిడమానూరులో ఎస్ఐఆర్ లో భాగంగా బూత్ స్థాయి అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ శిక్షణ తహశీల్దార్ జంగాల కృష్ణయ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎస్ఐఆర్ లో భాగంగా బూత్ స్థాయి అధికారులునిర్వహించే ఓరియంటేషన్ గురువారం నుంచి ప్రతి ఒక్కరూ ఇంటింటికీ తిరిగి ఓట్ల ప్రక్రియను నిర్వహిస్తారని చెప్పారు.అదేవిధంగా ప్రజలు అధికారులకు ఇచ్చే ఇన్యుమరేషన్ ఫామ్ ను జాగ్రత్తగా చదివి, నింపి ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ ఈ ఫామ్ తీసుకోవాలని సూచించారు.



## హలో ఉప సర్పంచ్
# చలో హైదరాబాద్



సిరికొండ, ( ప్రజా జ్యోతి )జూన్ 24
ఈ నెల 25వ తేదీ గురువారం హైదరాబాద్ నడిఒడ్డున ఉన్న ధర్నా చౌక్, ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సిరికొండ మండలంలోని ఉప సర్పంచ్‌లందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని సిరికొండ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు అయినాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై వస్తున్న ఆరోపణలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖండించి, ఉప సర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొంటూ, ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం ప్రకటించాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు కూడా నెలకు రూ.3,000 గౌరవ వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను విజయవంతం చేయాలని, సిరికొండ మండలంలోని ప్రతి ఉప సర్పంచ్ తప్పనిసరిగా హాజరై ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

# మత్తుకు బానిస కావొద్దు
- ఏసిపి ప్రకాష్




నవీపేట్: (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని స్కాలర్స్ మోడల్ స్కూల్ పాఠశాలలో బుధవారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదకదవ్యాల దుష్ప్రభాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించే భాగంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ మత్తు బానిసైతే మనిషికి ఎన్ని ఇబ్బందులు ఎదురవుతాయో విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులు విద్యను అభ్యసించే క్రమంలో మంచి అలవాట్లను అవలంబించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూలర్ సిఐ శ్రీనివాస్, ఎస్సై సతీష్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండ మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీ రఫీ అహ్మద్



సిరికొండ (ప్రజాజ్యోతి) జూన్ 24
ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉప సర్పంచ్‌ల పాత్ర మరియు గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఉప సర్పంచ్‌ల ఫోరం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అయినాల శ్రీకాంత్, గ్యామ శోభన్, ప్రధాన కార్యదర్శి నవీన్, పెద్ద వాగోట్ ఉప సర్పంచ్ రాము, చీమన్‌పల్లి ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, తాటిపల్లి ఉప సర్పంచ్ దేవేందర్, వర్జిన్ తండా ఉప సర్పంచ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి
● రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏకార్ పాషా

రెంజల్ జూన్ 24 (ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రం లోని ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు ఈనెల 25 వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉప సర్పంచ్ ల సమస్యలపై చేపట్టే ధర్నాకు ఉపసర్పంచ్ లు అందరు సకాలంలో హాజరు కావాలని రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏకార్ పాషా పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిన తదుపరి ఉపసర్పంచ్ లకు గౌరవం ఇవ్వాలని సంకల్పంతో సర్పంచులతో పాటు ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ అనుసంధానం చేపట్టి ఇప్పటికిప్పుడు ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను ఖండించాలని, ఉప సర్పంచులకు 5000, వార్డు సభ్యులకు 3000 గౌరవ వేతనం అందించాలని, శిలాఫలకాలపై సర్పంచులతో పాటు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యుల పేర్లు నమోదు చేయాలని, పాలకవర్గ సభ్యుల సమావేశంలో చర్చించిన తీర్మానాల పుస్తకాలపై సర్పంచులు,కార్యదర్శి లతోపాటు ఉపసర్పంచులకు సంతకము చేయటానికి వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన హక్కులను మనం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుండి ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం మండల ఉపాధ్యక్షులు శీలం మానస రాకేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కుద్దూస్, కార్యదర్శి చరణ్ సింగ్, ఉప సర్పంచులు నాగేష్, అఫ్జల్ ఖాన్, గైని సుభద్ర, కరీముద్దీన్, రాథోడ్ ఉత్తమ్, శైనాజీ బేగం, రాణి, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం మన అందరి బాధ్యత: సీపీ సాయిచైతన్య
● యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు

ప్రజా జ్యోతి బోధన్ జూన్. 24 నిజామాబాద్ జిల్లా బోధన్ లోని ఇందూర్ మాడల్ హై స్కూల్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సిపి ముఖ్య అతిథిగా హాజరై. కార్యక్రమాల్లో భాగంగా, జూన్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్యాల నిర్మూలన సంబంధించి నేడు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం దాదాపు 400 కోట్లు ఖర్చు చేస్తున్నది అని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా , విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. లేదా డయల్ ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సంప్రదించగలరు.





సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నిజామాబాదు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. " సే నో టూ డ్రగ్స్, సే ఎస్ టూ లైఫ్ " అని పిలుపునిచ్చారు. యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తం అవసరం అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. జిల్లాలో 60% ప్రమాదాలు ఇంటర్నల్ రోడ్ల లో, 40% ప్రమాదాలు జాతీయ రహదారిలో అవుతున్నాయి అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని , డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. జూన్ 22 నుంచి 26 వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'యాంటీ డ్రగ్ సోల్జర్' సెల్ఫీ పాయింటు ప్రారంభించి, యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం డ్రగ్స్ కు సంబంధించిన డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలో గెలుపొందిన సాత్విక, శ్రీనిధి, శ్రీ జల్, పాటిల్ శృతి, అక్షర, కోయల్ శ్రీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి పోలీస్ కమిషనర్ గారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ సి పి శ్రీ శ్రీనివాస్, బోధన్ ఎస్ హెచ్ ఓ శ్రీ వెంకటనారాయణ, బోధన్ రూరల్ సిఐ శ్రీ విజయబాబు, బోధన్ రూరల్ ఎస్సై శ్రీ రాజశేఖర్, విద్యా వికాస్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ శ్రీ శ్రీనివాస్, ట్రాస్మా చైర్మన్ శ్రీ హరికృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సాతాపూర్ సంతను మొరంతో చదును చేయిస్తున్న సర్పంచ్



రెంజల్, జూన్ 24(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల సంతను స్థానిక సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ మొరం వేసి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేరుగాంచిన రెండవ అతిపెద్ద సంతగా సాటాపూర్ సంత ఉందని, ఈ సంతకు ప్రతి శనివారం కొన్ని వేల మంది వస్తూ ఉంటారని ఆమె పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంత గుంతల మయంగా మారి కొద్దిపాటి వర్షం చినుకులు పడినట్లయితే అడుగు వేసి అడుగు తీయలేని పరిస్థితి నెలకొందని, అలాగే కూరగాయలు,పశువులు క్రయ, విక్రయాలకు ఎంతో ఇబ్బందిగా మారిందని గ్రహించి ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి విన్నవించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి వెంటనే ఈ విషయంపై స్పందించి ఎన్ ఆర్ ఈ జీఎస్ ద్వారా 14 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని ఆమె పేర్కొన్నారు. మంజూరు చేసిన నిధులతో సంతలో మొరం వేసి చదును చేయించి పశువుల మరియు కూరగాయల క్రయ విక్రయాలకు, అలాగే వచ్చి పోయే వారికి అనుకూలంగా ఉండే విధంగా మొరంతో సంతను చదును చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ పనులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, మరియు గ్రామస్తులు సహకరించాలని ఆమె పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
● "మన ఊరు - మన భద్రత" కార్యక్రమంలో భారీ మానవహారం
● గంజాయి, డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని ఎస్సై రాజేశ్వర్ హెచ్చరిక

ప్రజాజ్యోతి, ఏర్గట్ల,జూన్ 24:
"మన ఊరు - మన భద్రత" కార్యక్రమంలో భాగంగా ఏర్గట్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పడాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ మానవహారం ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వ్యతిరేకంగా సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేశ్వర్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం మత్తు పదార్థాల దుష్పరిణామాలపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సై బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని గృహ నిర్బంధం చేయడం దుర్మార్గం
● ప్రశాంత్ రెడ్డి గృహ నిర్బంధాన్ని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు ● యూరియా యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, జూన్ 24: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలపై పోరాడేందుకు, తాడ్వాయి మండల రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ అమలుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి,



గతంలో అమలులో ఉన్న పాత విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యలను పరిష్కరించకుండా, వారి తరఫున నిలబడే నాయకులను గృహ నిర్బంధం చేయడం సరైన విధానం కాదని పూర్ణానందం అన్నారు. ప్రభుత్వం రైతుల ఆందోళనలను గౌరవించి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని, యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుల్లె రాజేశ్వర్, జక్కని మధుసూదన్, కోలిప్యాక్ శ్రీనివాస్, బద్దం ప్రభాకర్, సున్నపు అంజయ్య, గన్నరం రాజేశ్వర్, అష్రఫ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## పూల నిమజ్జనానికి వెళ్లి చెరువులో పడి మహిళ మృతి



నందిపేట, ప్రజాజ్యోతి : పూజా పూలను నిమజ్జనం చేసేందుకు వెళ్లిన ఓ మహిళ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన నందిపేట మండల కేంద్రంలోని రాంనగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నందిపేట ఎస్సై వినయ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: రాంనగర్‌కు చెందిన పీ. సుజాత (50) బుధవారం ఉదయం ఇంట్లో పూజా కార్యక్రమం ముగించుకుని, పూలను రఘునాథ చెరువులో నిమజ్జనం చేసేందుకు వెళ్లారు. అదే సమయంలో ఆమె భర్త గంగాధర్ పని నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం గంగాధర్ ఇంటికి తిరిగి రాగా, సుజాత కనిపించలేదు. ఆందోళన చెందిన ఆయన ఆరా తీయగా, స్థానికుల ద్వారా చెరువులో ఒక మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకుని చూడగా, మృతదేహం తన భార్య సుజాతదేనని గుర్తించారు. సుజాతకు బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, పూల నిమజ్జనం కోసం వెళ్లిన క్రమంలో కాలు జారి నీటిలో పడి మృతి చెంది ఉండవచ్చని ఆమె భర్త గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని ఆయన పేర్కొన్నారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వినయ్ తెలిపారు.

### ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



(నందిపేట్, ప్రజాజ్యోతి) నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ డొంకేశ్వర్ మండల అధ్యక్షులు గంగుల బాపూరావు ఆధ్వర్యంలో, మండల సర్పంచులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంజీవరాజ్, అల్లూరి గంగాధర్, దశరథ్, భూమన్న, సుమన్, మహేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండ మండల కేంద్రంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ

సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 24
సిరికొండ మండలం కేంద్రంలోని మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రఫీ అహ్మద్, ఏపీఎం సువర్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీడీసీ చైర్మన్ దేగమ్ సాయన్న, వైస్ చైర్మన్ శివ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దిగంబర్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఆసిఫ్, గ్రామ ఉపసర్పంచ్ శోభన్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాము, వీడిసి కార్యదర్శి రాజ గణేష్ గౌడ్, సీసీ రాజేందర్ మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### గాజుల సవ్వడితో కళకళలాడిన
# పద్మశాలి మహిళల వేడుక
● ఒకరికొకరు గాజులు ధరింపజేసుకుంటూ సాంప్రదాయాన్ని చాటిన మహిళలు

ప్రజాజ్యోతి, ఏర్గట్ల,జూన్ 24:
మండల కేంద్రంలో ఈరోజు శ్రీ శివ మార్కండే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలగాజుల వేడుకలో పద్మశాలి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు గాజులు ధరింపజేసుకునే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు పాల్గొని పరస్పరం గాజులు ధరింపజేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఐక్యత, ఆప్యాయతలకు ప్రతీకగా గాజులు మార్చుకోవడం విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు, వృద్ధులు సైతం కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వేడుక ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించింది. మహిళల మధ్య సోదరీభావాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని పాల్గొన్న మహిళలు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.



# 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపచేయాలి

**● 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి**

**● తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 24:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణలో 2003 డిఎస్సి ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57/4,57/5 మెమోల ప్రకారం 1/9/2004 కంటే ముందు విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింపజేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని ముఖ్యంగా డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెలువడింది అని ఒకే నోటిఫికేషన్ లో ఒక రాష్ట్రంలో పాత పెన్షన్ ఒక రాష్ట్రంలో కొత్త పెన్షన్ ఎలా ఉంటుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మాకు న్యాయం చేస్తూ తక్షణం ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ తక్షణమే అమలు చేసి తమకు న్యాయం చేయాలని 2003 డిఎస్సి పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్ బుధవారం రోజు మెదక్ లో ఒక ప్రకటనలో తెలియజేశారు.

### బాలల భవిష్యత్తుకు
# బాటలు వేస్తున్న అంగన్వాడి కేంద్రాలు



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 24:** వెల్దుర్తి మండలంలోని శేరిలా గ్రామ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ బత్తుల నవీన్ చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఉపసర్పంచ్ నవీన్ మాట్లాడుతూ, చిన్నారులు ఒకే విధమైన దుస్తులతో అంగన్వాడికి రావడం ద్వారా సమానత్వ భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవలత, లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రీ మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ
# నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 24:** వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన శ్రీ మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ నర్సింగ్ హోమ్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం శంషా రెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ శ్రీకాంత్ మరియు వైద్య బృందం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామ ప్రజలకు వారి ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తున్న శ్రీ మహాలక్ష్మి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు నరేందర్ గుప్తా, డాక్టర్ శ్రీకాంత్ మరియు వారి బృందాన్ని గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు. నిరుపేదలకు అందుబాటు ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

### తెలంగాణా మోడల్ యునైటెడ్
# నేషన్స్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ



**అల్లాదుర్గం జూన్ 24 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం...తెలంగాణా మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఎవీఖచీ) రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ విద్యార్థిని పి. పూజశ్రీని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డా. .నవీన్ నికోలస్( ××ూూ )గారు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి మార్గదర్శకత్వం వహించి ప్రోత్సహించిన గైడ్ టీచర్ సంతోష్ కుమార్ ను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ , తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ పి. పూజశ్రీకి, అభినందనలు తెలిపారు.

### పెద్దమ్మ తల్లి ప్రతిష్ట మహోస్త్వవ
# వేడుకకు హాజరైన మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్



**గజ్వేల్ జూన్ 24 (ప్రజా జ్యోతి):** గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకకు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్. గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పాడిపంటలతో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నేతలు రమేష్ గౌడ్, కిష్టారెడ్డి, జైపాల్ రెడ్డి. నరేష్ ,కరుణాకర్, నరేష్ గౌడ్ , ప్రహ్లాద్ గౌడ్, మల్లేశం, ముదిరాజ్ కుల పెద్దలు కుంటా రాజు, ఆందోల్ శ్రీనివాస్, ఆందోల్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# టిమన్ సెషన్స్‌లో ఇందిరానగర్ విద్యార్థిని ప్రతిభ



**సిద్ధిపేట రూరల్ ,జూన్ 24 ,(ప్రజాజ్యోతి):** తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ సెషన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను విద్యాశాఖ కమిషనర్ నికోలస్ సన్మానించారు. ఈ సందర్భంగా నాట్కో జెడ్పీహెచ్ఎస్, ఇందిరానగర్‌కు చెందిన విద్యార్థిని అంజలితో పాటు ఆమెకు మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయుడు ఎం. లక్ష్మారెడ్డి ని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల నాయకత్వ నైపుణ్యాలు, అంతర్జాతీయ అంశాలపై అవగాహన, చర్చల్లో చురుకైన భాగస్వామ్యం, ప్రతిభను కొనియాడిన కమిషనర్, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో అర్హులైన ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలి

**● స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**● 2026 పై ప్రజల్లో పూర్తి అవగాహన కలిగిఉంచాలి**

**● డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 24:** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఒక వజ్రాఆయుధంలాంటిదని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపా తంగా ఎన్నికలు నిర్వహ ణకు ఓటరు జాబితాను మరింత సమగ్రంగా, పారదర్శకమైనదిగా రూపొందించుటకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో అర్హులైన ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని లిజిల్లా కలెక్టర్ ఒ జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్-2026పై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు గాను జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 2కె రన్‌ను మెదక్ జిల్లా కేంద్రంలోని. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి రాందాస్ చౌరస్తా వరకు వరకు ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వా మ్య వ్యవస్థ లో ఓటరు జాబితా ఖచ్చితత్వంపై ఆధారపడి ఉంటుందని, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవానలన్నారు, అలాగే ఇప్పటికే నమోదు చేసుకున్న పౌరులు ట్ప్రజూం://ఱశీవతీం.వఎఱ.న్రశీఱ.ఱఅ లో తమ పేర్ల ను తనిఖీ చేసుకోవచ్చునని, అవసరమైతే సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకోనుటకు సహాయం కోసం బూత్ లెవెల్ అధికారులను సంప్రదించవచ్చని అన్నారు. పారదర్శకమైన, సమగ్రమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేందుకు (సర్) కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్మరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. మృతిచెందిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం ద్వారా మరింత ఖచ్చితమైన ఓటరు జాబితా ను రూపకల్పన చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ఎన్నికల సంఘం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. ఓటర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు సంబంధించిన వివరాలను సంబంధించి బూత్ లెవెల్ అధికారులను సంప్రదించవచ్చి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులకు ఓటు హక్కు కల్పించడం ఎంత ముఖ్యమో అనర్హులను ఓజరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సత్ప్రవర్తనతో మెలిగి ప్రజాస్వామ్యంలో ఉత్తమ పౌరులుగా ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. సర్ లో ప్రజలందరి భాగస్వామ్యం అవసరం అన్నారు. సర్ కార్యక్రమం వల్ల నకిలీ ఓట్లు తొలిగిపోతాయ న్నారు. యువత మత్తు పదార్థాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. యువత ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించా రు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ.. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు సర్ దోహదపడుతుందని





అన్నారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల నుండి యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకొని, మరణించిన వారిని, రెండుసార్లు ఓటరుగా నమోదైన వారిని తొలగించే ప్రక్రియని ఆమె తెలియజేశారు. అనంతరం జిల్లాను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫీ పాయింట్ లో కలెక్టర్ అదనపు ఎస్పీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ డీకంపోజర్‌తో అధిక లాభాలు

**● తొగుట వ్యవసాయ అధికారి మోహన్ ● ఎల్లారెడ్డిపేట గ్రామంలో వేస్ట్ డీకంపోజర్ కల్చర్ ద్రావణం పంపిణీ**

**తొగుట, జూన్ 24 (ప్రజాజ్యోతి):** అతి తక్కువ ఖర్చులో భూసారాన్ని పెంచుతూ మంచి దిగుబడి పొందడానికి వేస్ట్ డీకంపోజర్ ఎంతగానో దోహదపడుతుందని తొగుట మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో బుదవారం వేస్ట్ డీకంపోజర్ కల్చర్ ద్రావణాన్ని పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మోహన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ రమేష్ సహకారంతో వేస్ట్ డీ కంపోజర్ కల్చర్ ను అభివృద్ధి చేసి బాటిల్లో నింపి రైతులకు అందజేయడం జరిగిందన్నారు. వేస్ట్ డీకంపోజర్ వ్యవసాయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, పంట వ్యర్థాలను ఎరువుగా మారుస్తుందన్నారు. భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య పెంచి, భూమిని సారవంతం చేస్తుందని, పంటలకు వచ్చే శిలీంధ్రపు తెగుళ్లు, వేరు కుళ్ళు సమస్యలను సమర్థవంతంగా అరికడుతుందన్నారు. విత్తనాలను నాటే ముందు ఈ ద్రావణంలో నానబెట్టడం ద్వారా మొలకెత్తే శాతం పెరుగుతుందన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న లీటర్ల వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని తిరిగి 200లీటర్ల నీటిలో కలిపి రెండు కిలోల బెల్లపు మడ్డిని వేసి, రోజు ఉదయం సాయంత్ర కలియదిప్పితే తిరిగి ఐదు నుండి ఆరు రోజుల్లో వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారవుతుందని, తయారైన ద్రావణం పుల్లటి వాసన వస్తుందన్నారు. ఒకసారి తయారైన ద్రావణం నుండి ఐదు లీటర్ల ద్రావణాన్ని తోడుగా వినియోగిస్తూ రైతులు మళ్లీ మళ్లీ అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ విధానంలో రైతులు తమ పంట అవసరాలకు అనుగుణంగా డ్రమ్ములు లేదా సిమెంటు ట్యాంకుల్లో వేల లీటర్ల ద్రావణాన్ని తయారుచేసి పంటలకు అందించవచ్చని, దీనితో తయారు చేసిన ద్రావణాన్ని ఎకరాకు 200 లీటర్ల చొప్పున ఆరు రోజుల వ్యవధితో నాలుగు సార్లు అందిస్తే చాలని భూమిలో సేంద్రీయ కర్బనశాతం అనూహ్యంగా పెరుగుతోందని, భూమి ద్వారా ఆశించే శిలీంధ్రపు తెగుళ్లు, నులిపురుగుల బెడద వుండదన్నారు. రైతులు తక్కువ ఖర్చుతో మంచి ఫలితాలు సాధించే వీలు ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ గౌస్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక పాఠశాల



**నంగునూరు, జూన్ 24(ప్రజా జ్యోతి):-** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్య అని గట్ల మల్యాల సర్పంచి ఇంగే నరేశ్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థుల విద్యా జీవితానికి తొలి అడుగుగా భావించే అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. చిన్నారులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గట్ల మల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి మాట్లాడుతూ చక్కటి విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులు ఆదరించాలని కోరారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మెరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, వైఎస్ఎన్ఎల్ అన్నపూర్ణ, ఎనగందుల లావణ్య, మీస వనజ, తిప్పని వైష్ణవి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ముగిసింది.




# పరిశుభ్రతలో నిర్లక్ష్యం సహించం

**● మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్**



**సిద్ధిపేట,జూన్ 24 ,(ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో పట్టణ పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, పట్టణ జవాన్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా జవాన్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, నీటి పారుదల నాళాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్‌ను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు, జవాన్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. స్వచ్ఛ సిద్దిపేట లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వర్షాకాలంలో సిబ్బందికి అవసరమైన రెయిన్‌కోట్లు, పనిముట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణంలో చెట్ల ట్రిమ్మింగ్ అనంతరం కొమ్మలను వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శానిటేషన్ విభాగం జూనియర్ అసిస్టెంట్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితా
# సవరణకు సిద్ధం కావాలి

**● కలెక్టర్ హైమావతి**



**సిద్ధిపేట,జూన్ 24 ,(ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చేయడంతో పాటు, మరణించిన, డూప్లికేట్ మరియు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం 25 జూన్ నుంచి 24 జూలై 2026 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కాలంలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సేకరిస్తారన్నారు. నమోదిత ఓటర్లు తమ వివరాలను ధృవీకరించి ఫారాలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయాలని, ఆన్‌లైన్‌లో కూడా సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2002 సంవత్సరం ఓటరు జాబితాలు, ఎన్యుమరేషన్ ఫారాలు, ఇతర సమాచారం అక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. సేకరించిన ఫారాల ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, వివరాల సవరణకు ఫారం-8, అభ్యంతరాల కోసం ఫారం-7 సమర్పించవచ్చని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి బి ఎల్ ఓ లతో సమన్వయంగా పనిచేయాలని, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన, డూప్లికేట్ ఓటర్ల గుర్తింపు, వలస వెళ్లిన ఓటర్ల వివరాల సేకరణలో చురుకుగా పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ -2026 ఎన్యూమరేషన్‌కు శ్రీకారం

- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటా సర్వే..
ప్రజలందరూ వివరాలు సమర్పించాలి: తహశీల్దార్




**పరిగి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కానుందని తహశీల్దార్ & అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వికారాబాద్ ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ఎన్యూమరేషన్ ప్రక్రియలో ప్రజలందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 54-పరిగి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు వివరాలను ధృవీకరించుకుని అవసరమైన సమాచారాన్ని ఎన్నికల సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే లక్ష్యంతో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటి ఇంటికి వచ్చే బూత్ లెవల్ అధికారులు (బిఎల్వోలు) అందించే ఎన్యూమరేషన్ ఫారాలను క్రమంగా నింపి సమర్పించాలని, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉంటే సంబంధిత ఆధార పత్రాలతో తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని తహశీల్దార్ అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

- సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
- రూ.10.లక్షలతో తాటిగడ్డ తాండలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహాన్





**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. బుధవారం నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తాండలో హెచ్ఎండిఏ నిధులు రూ.10 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులను సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్,పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,నందిగామ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు, తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం

- కుమార్ యాదవ్ - కార్యకర్తలే కారు డ్రైవర్లని తెలిపిన కేటీఆర్
- వర్కింగ్ ప్రెసిడెంట్ ను ప్రత్యేకంగా సన్మానించిన చిర్రా
- కేటీఆర్ కు ఫోటో ఫ్రేమ్ అందజేసిన రవీందర్ యాదవ్
- సమావేశంకు వచ్చిన కేటీఆర్ ఘన స్వాగతం
- శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాం
- ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచలను ప్రతి ఒక్కరం పాటిద్దామని, క్షేత్రస్థాయిలోకి ఎస్ఐఆర్ పై అవగాహనను తీసుకువెళ్దామని ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు ఎస్ఐఆర్ పై పని చేయాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం మియాపూర్ లో జరిగిన ఎస్ఐఆర్ మరియు కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించిన ఆయన.. ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్ రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన చిర్రా రవీందర్ యాదవ్, అనంతరం మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ భారాస మాత్రమేనని చెప్పారు. సమావేశంలో సైతం కార్యకర్తలే పార్టీకి బలమని కేటీఆర్ చెప్పారని, కారు డ్రైవర్లు కార్యకర్తలు, ఉద్యమకారులేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు నిరంతరంగా కృషి చేయాలని కోరారు. కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ వ్యాప్తంగా గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# కె.పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు భూసేకరణ ప్రారంభం

- చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - రూ.10 వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం






**పరిగి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** కె.పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ద్వారా పరిగి, షాద్‌నగర్, వికారాబాద్, చేవెళ్ల తదితర ప్రాంతాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేశామని చెప్పారు.

ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లి దీని అవసరాన్ని వివరించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సమక్షంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్లకు భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రిజర్వాయర్ పూర్తయిన తర్వాత షాద్‌నగర్‌లో 61,824 ఎకరాలు, చేవెళ్లలో 1,24,713 ఎకరాలు, జడ్చర్లలో 24,112 ఎకరాలు, పరిగిలో సుమారు 80 వేల ఎకరాలు, తాండూరులో 90 వేల ఎకరాలు, వికారాబాద్‌లో 80 వేల ఎకరాలు, ఇబ్రహీంపట్నంలో 69 వేల ఎకరాలు, మహేశ్వరంలో 39 వేల ఎకరాలు, రాజేంద్రనగర్‌లో 9 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు.

ప్రాజెక్టు ద్వారా వ్యవసాయాభివృద్ధితో పాటు భూగర్భ జలాలు పెరగడం, తాగునీటి సమస్యలు తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను తీసుకువచ్చి కృష్ణా--గోదావరి సంగమం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూసేకరణకు రూ.500 నుంచి రూ.600 కోట్లు, మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.10 వేల కోట్లు వ్యయం అవుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ ప్రాజెక్టు పూర్తి చేసే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.

**రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు :** పత్రికా సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్‌లు కె.పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులతో కలిసి భూసేకరణ, సర్వే, నిర్మాణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భూసేకరణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందని హామీ ఇస్తూ, భూసేకరణకు రైతులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా సర్వే నిర్వహించి అనంతరం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేస్తామని, రిజర్వాయర్‌తో పాటు అనుబంధ కాలువల కోసం కూడా భూసేకరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్అండ్ఆర్ కమిషనర్ నాయుడు, నీటిపారుదల శాఖ అధికారులు, సర్వేయర్లు, ఎంఆర్వోలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రాజెక్టు నిర్వాసిత రైతులు, స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

- విద్యార్థులకు భవిష్యత్తు నిచ్చేది పాఠశాలలే
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జే.నాగప్ప





**తాండూరు జూన్ 24 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెన్నె నాగప్ప లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2026- 27 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన చిన్నారులకు శ్రీ సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు తొలిసారిగా అక్షరమాలను లిఖించే ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అతిథులు సమక్షంలో చిన్నారులకు కానుకలుగా పలకలు బలపాలు అందజేసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన నమ్మకమైన విద్య, విద్యార్థులకు మౌలిక వసతులు పొందే అవకాశం ఉందన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే విద్యాబోధన కొనసాగించడం ఈ పాఠశాలల ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇంద్రజ, వార్డు సభ్యులు రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు అమృతయ్య గౌడ్, వెంకటేష్, ఉపాధ్యాయురాలు, మాధురి దేవి,రమాదేవి,కల్పన, వజ్రమాల,అంగన్వాడి టీచర్ ఈడిగి పద్మమ్మ,శాంత, తదితరులు ఉన్నారు.

# చలో కొడంగల్.. ఎల్‌హెచ్‌పీఎస్ 30వ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం : గోవింద్ నాయక్




**పరిగి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** కొడంగల్‌లో జూలై 1న నిర్వహించనున్న లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చలో కొడంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గోవింద్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గట్ట్యా నాయక్, జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ, 1997 జూలై 1న బహుజన ఉద్యమకారుడు మారోజు వీరన్న ఆలోచనలతో స్థాపించబడిన ఎల్‌హెచ్‌పీఎస్ నేడు 29 సంవత్సరాల పోరాట ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. లంబాడీ జాతి హక్కులు, రాజకీయ చైతన్యం, సామాజిక అభివృద్ధి కోసం సంస్థ నిరంతరం పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.

ఉద్యమ ఫలితంగా 3 వేలకుపైగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, లంబాడీల సమస్యలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో చర్చకు తీసుకెళ్లడం, రిజర్వేషన్లు, భూమి హక్కులు, విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం ఉద్యమాలు చేపట్టడం వంటి విజయాలను సాధించామని అన్నారు.

జూలై 1న కొడంగల్ బంజారా భవన్‌లో జరగనున్న మహాసభలో ఎస్టీల సాగు భూములకు పట్టాలు, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, గోర్బోలి భాషకు గుర్తింపు, దేశవ్యాప్తంగా బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడం తదితర డిమాండ్లపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. లంబాడీ జాతి హక్కుల పరిరక్షణ, తండాల అభివృద్ధి, రాజకీయ భాగస్వామ్యం కోసం ప్రతి తండా నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, సర్పంచ్ కవిత చందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ మోతీలాల్, దేవుసింగ్ నాయక్, సంతోష్, గణేష్ నాయక్, తులసిరామ్ నాయక్, సునీల్ నాయక్, బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సిపిఐ రాజకీయశిక్షణ తరగతులను విజయవంతం చేయండి



- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా మరియు వికారాబాద్ జిల్లా సిపిఐ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 25, 26 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎలైట్ హోటల్లో నిర్వహిస్తున్నామని పాలమాకుల జంగయ్య తెలిపారు. బుధవారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండో ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్లేసిన ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఎస్ఐఆర్ తీసుకొచ్చి ప్రాథమిక ఓటు హక్కును కాలరాసే కుట్ర చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి పార్టీ ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఈవీఎం ట్యాంపరింగ్ చేసి గెలుస్తున్నాదని ఆయన విమర్శించారు. బిజెపి కి గాని నా మోడీ ప్రభుత్వానికి గాని దమ్ము ధైర్యం ఉంటే బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓట్లు వేసి గెలవాలని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఓటు వినియోగదారులకు అందరికీ సాధారణ ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. జూన్ 25 26 తేదీలలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని ప్రతి గ్రామానికి ఓ పోలీస్ అధికారి

- కొత్తూరు సీఐ నర్సయ్య
- ప్రజలతో మమేకమై యువతకు గంజాయి,డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు
- ప్రతి గ్రామానికి సంబంధించిన ప్రత్యేక అధికారుల వివరాలు



**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ప్రతి గ్రామానికి సంబంధించిన సమాచారం వెంటనే తెలుసుకోవాలని, ప్రతి గ్రామానికి ఓ పోలీస్ అధికారి ఉండేలా నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత తప్పుదోవ పట్టకుండా, గంజాయి వంటి దురలవాట్ల జోలికి పోకుండా,సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ,విద్య ప్రాధాన్యాన్ని వివరిస్తూ,సాంఘిక దురాచారాలపై చైతన్యం కల్పించారు. రౌడీ,అనుమానిత హిస్టరీ షీటర్లపై, ప్రత్యేక నిఘా ఉంచి,వారిని తరచుగా చెక్ చేస్తూ ఉండాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బ్యాంకు,ఎటిఎం, పెట్రోల్ బంక్ ప్రార్థన స్థలాల యందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేకత పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నటలు చెప్పారు. వాట్సాప్,ఫేస్‌బుక్,ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే,ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు.

అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, మంచి పనులకు పోలీసులకు సహకరిస్తే వారిని గ్రామంలో సన్మానిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ నర్సయ్య హెచ్చరించారు.

**ప్రతి గ్రామానికి సంబంధించిన ప్రత్యేక అధికారుల వివరాలు**

1) హెడ్ కానిస్టేబుల్ గోపాల్ (సిద్దాపూర్- చింతగట్టు తాండ 9949731783)
2) హరీష్ కుమార్ (పులిచెర్ల కుంట తండా-9550283662)
3) కే.హజియా (ఏనుగు మడుగు తాండ-9618231924)
4) వై.శివరంజన్( శేరిగూడ భద్రాయపల్లి-9398165423)
5) ఏ.కుమార్( కొడిచెర్ల -8712511057)
6) హెడ్ కానిస్టేబుల్ వి.సురేష్( కొడిచెర్ల తండా-9866067758)
7) పి.రవికుమార్ (పెంజర్ల-8712510659)
8) రవికుమార్ ఇముల నర్వ-9908786490)
9) కొత్తూరు టౌన్ జి.శ్రీనివాస్-8712510795,కే.సాయిరాం-8712512931,ఎన్ వెంకటేశ్వరమ్మ-8712512838
10) ఎం.యాదయ్య (తిమ్మాపూర్-9704358161)
11) శ్రీరంజన్ (స్టేషన్ తిమ్మాపూర్-9010340526)
12) డి.మైపాల్ (తీగాపూర్-8712510620)
13) హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి(మల్లాపూర్ -8712510775)
14) జగదీష్(మల్లాపూర్ తాండ,లోక్య తాండ,గుడి తాండ -8712510227)
15) సాయి చరణ్( గూడూరు-8712510814)
16) హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్(మక్తగూడ పెద్దగుట్ట తాండ-9618012365)

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సహకారం

- సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్
- హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) :** పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సహకారం అవుతుందని సర్పంచ్ శాంతి విష్ణు నాయక్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తండాలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకాలు వారికి స్థిర నివాసాన్ని కల్పిస్తున్నా యని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్, వార్డు సభ్యులు కొర్ర రమేష్ నాయక్,కొర్ర శాంతి శ్రీనివాస్ నాయక్,శాంతి రవి నాయక్, గ్రామ సెక్రెటరీ రాజు, గ్రామ నాయకులు కొర్ర కిషన్ నాయక్,సీతారాం నాయక్,చిట్టు నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 30-06-2026 న మధిర నియోజకవర్గం,చింతకాని మండలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయుటకు జిల్లా లోని ఖమ్మం నియోజకవర్గానికి శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,పాలేరు నియోజకవర్గానికి టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, వైరా నియోజకవర్గానికి స్థానిక శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లను ఆయా నియోజకవర్గాలకు ఇంచార్జిలుగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని,నియోజకవర్గ బాధ్యులు అందరు ఆయా నియోజకవర్గాల పరిధిలో అధిక సంఖ్యలో రైతులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనేలా చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలను సమాజమే బలోపేతం చేయాలి



**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు**

**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజాజ్యోతి:**
స్థానిక మండల పరిషత్ అమ్మగూడెం పాఠశాలకు ఖమ్మం నివాసి శ్రీ చిక్కుళ్ళ. శ్రీకాంత్ కుటుంబం 20వేల రూపాయలతో నోటు పుస్తకాలను ఉచితంగా బహుకరించి దాతృత గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ఈ సమాజంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి అంటే సమాజమే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గ్రామస్తులను కోరినారు. ఈ కార్యక్రమంలో అమ్మ గూడెం గ్రామ వైస్ ప్రెసిడెంట్ వేణు మాట్లాడుతూ మీ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే పంపాలని వారు తల్లిదండ్రులను కోరినారు. మాట్లాడుతూ మేము గత ఐదు సంవత్సరముల నుండి ఈ పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేసుకుంటూ తల్లిదండ్రులకు మీ పిల్లలని, ప్రభుత్వపాఠశాలకు పంపాలని చాలా సందర్భాల్లో మాట్లాడి బలోపేతం చేయడం జరిగినది. ఇకనుండి మన ఊరి పాఠశాలలోనే పిల్లలందరిని చదివించాలని వారు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్ రాజేశ్వరపురం ఎల్ ఈ ఎఫ్ హెచ్ఎం నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ కళావతి, ఉ పాధ్యాయురాలు జ్యోతిర్మయి మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రహదారుల పై గేదెలు కట్టేసినందుకు పంచాయతీ నోటీసులు అందజేత



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజాజ్యోతి:**
మండలం లోని మంగాపురంతండా పంచాయతీ లోని చిన్నతండా లో రహదారి పై గేదెలు కట్టేసిన వారికి పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గ్రామానికి చెందిన తేజావత్ బాల్యా అనే మరియు మరి కొంత మంది రహదారి ని పై గేదెలు కట్టేశారు. దీని వలన గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై తండాకు చెందిన ధీరావత్ పుష్పావతి అనే మహిళ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరాలు విచారణ కు ఆదేశించారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి గేదెలు కట్టేసిన బాల్యా తో పాటు మరి కొంత మందికి నోటీసులు అందించారు. పంచాయతీరాజ్ "యాక్ట్ ప్రకారం మీ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడారు...రహదారు లపై గేదెలు కట్టేసి... ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రానున్న 30 రోజుల్లో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ
- బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కీలక సూచనలు చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 30 రోజులలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వివరాలను సక్రమంగా అందించాలని కోరారు.అన్‌మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధృవ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఎక్కువ శాతం అనామలీలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికి తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రతి బీఎల్ఏ తమ రాజకీయ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట్ల బీఎల్వోలకు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, బి.జసవంత్, లింగనబోయిన సతీష్ బాబు, మంకన రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు ఎస్. నవీన్ రెడ్డి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజనాపురం గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం
- లాభదాయక పంటల వైపు రైతులు మళ్లాలి
- ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి
- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుంది
- అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్



ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం,మౌళిక వసతులు,నిర్మాణ పనులు,యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు.ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు,ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని,జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు.గోద్రెజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే



అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు,విద్యుత్ సబ్‌స్టేషన్, ఇతర మౌళిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు.గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ



ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్,సంబంధిత శాఖల అధికారులు,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహణ
- డూప్లికేట్ ఓటర్ల గుర్తింపునకు ఈఆర్వో నెట్ ద్వారా ప్రత్యేక పరిశీలన
- ఎస్ఐఆర్‌పై పాత్రికేయుల సందేహాలన్నింటికీ సమాధానాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.జూన్ 25,2026 నుంచి జూలై 24, 2026 వరకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.బీఎల్వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా,బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు.విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు,సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు.జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28,2026 నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు.ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు.మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీ-ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని,ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు.2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు.డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అభ్యర్థుల పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రహదారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ



**నేలకొండపల్లి, జూన్ 24 ప్రజాజ్యోతి:**
మండలం లోని మంగాపురంతండా పంచాయతీ లో రహధారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. మంగాపురంతండా పంచాయతీ లో రహదారి విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయి లో పంచాయతీ జరిగింది. దేవాదాయ శాఖ కు చెందిన భూములు కావటంతో బుధవారం దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. స్థలాలు, భూములు, రహదారులను పరిశీలించారు. ఇరువర్గాల తో పాటు గ్రామ పెద్దలతో చర్చించారు. నేలకొండపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూమలలో పలువురు ఇళ్లు ను నిర్మించుకున్నారని.. .రహదారి పంచాయతీ తేలాలంటే గ్రామంలోని చాలా వరకు ఇళ్ల ను తొలిగించాల్సి ఉంటుందని తేలింది. ఈ పంచాయతీ పై మూడు రోజులలో నివేదిక జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కు నివేదిక ను అందించనున్నట్లు ఈవో శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి, గ్రామ పాలన అధికారి నాగలక్ష్మి, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి



**ఇల్లందు, జూన్ 24 (ప్రజా జ్యోతి)**
డ్రగ్ రహిత సమాజం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు స్పష్టం చేశారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని పలు దుకాణాలలో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ మహమ్మారి ప్రధానంగా యువత జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. ఒకసారి డ్రగ్స్ కు బానిసైన వారు అందులోనుండి బయటకు రావడం కష్టంగా ఉంటుందని, ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్ సేవించిన, రవాణా చేసిన, విక్రయాలు జరిపిన చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. రక్షకు బానిసై బంగారు జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ సేవించడం, రవాణా జరుగుతున్నట్లు, విక్రయాలు కొనసాగిస్తున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, పోలీసులు, నార్కోటిక్ బృందం పాల్గొన్నారు.

## వన్య ప్రాణులను రక్షించాలి

**ఇల్లందు, జూన్ 24 (ప్రజా జ్యోతి)**
వన్యప్రాణులను ప్రతి ఒక్కరూ రక్షించాలని ఇల్లందు ఎంఈఓ ఉమాశంకర్ కోరారు.



బుధవారం మండల పరిధిలోని యంపిపిఎస్ సుభాష్ నగర్ కు ఒక నెమలిని కుక్కలు వెంబడించడంతో పాఠశాల ఆవరణలోకి రావడం వచ్చింది. దింతో స్కావెంజర్, విద్యార్థులు కలిసి నెమలిని పట్టుకొని వంట గదిలో సురక్షితంగా ఉంచారు. విషయాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకురావడంతో ఎంఈఓ వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి ఎఫ్ఎస్ఓ గుగులోత్ తారా సింగ్, బీట్ ఆఫీసర్ బాలకృష్ణ లకు అప్పగించారు. సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు వన్యప్రాణులు ఎంతో కీలకమని, వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రమాదంలో ఉన్న జాతీయ పక్షిని కాపాడిన సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు జాన్ దేవదత్తం, పాఠశాల ఉపాధ్యాయులు ఆంగోత్ రమేష్, స్వరూప, కృష్ణవేణి, సుశీల, సీఆర్పి శేఖర్, సుమలత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి

సంగారెడ్డి ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు లేఖ రాశారు. లేఖను ఈరోజు జరిగిన దిశ మిటింగ్ లో అందజేశారు.. కేంద్ర ప్రభుత్వం 2024లో తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిన ఏడు కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలలో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించబడిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు విద్యాలయం ప్రారంభం కాలేదని, దీంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మండలం , కంది మండలం, కొండాపూర్ మండలాల పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, 2026-27 విద్యా సంవత్సరంలోనే విద్యాలయం ప్రారంభించేందుకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జవహర్ నవోదయ విద్యాలయం ఎంతో ఉపయోగకరమని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

### బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే
### ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం
### ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం
### మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల

ఖమ్మం,జూన్24(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.
బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,



నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్24(ప్రజాజ్యోతి): శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.



# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి:ఎంపీ సురేష్ షెట్కర్

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి::ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 24: ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ సురేష్ షెట్కర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు.




మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. అమృత్ పథకం కింద కొనసాగుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీకి అవసరమైన తాగునీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మరియు భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పీఎం స్వనిధి పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు డ్రోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చెరువుల సుందరీకరణ పనులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు నారింజవాగు సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని



సూచించారు. ముత్తంగి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి—పటాన్‌చెరు మార్గంలో అవసరమైన రహదారి అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.
పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ యోజన పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు, ప్రజలు సౌర విద్యుత్ వినియోగం వైపు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ భవనంలో కూడా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాకు మంజూరైన 12 ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి-పటాన్చెరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి



సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస మరియు వాణిజ్య భవనాలలో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించి ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ అప్రమత్తం

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి అత్యవసర సమావేశం.. బీఎల్ఏలకు కీలక దిశానిర్దేశం

సంగారెడ్డి (ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి




సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన 282 మంది బీఎల్ఏలు, ఇంచార్జ్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలకు అనుకూలంగా ఉన్న ఓట్ల తొలగింపుతో బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయని ఆరోపించారు. అదే పరిస్థితి తెలంగాణలో పునరావృతం కాకుండా కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు జాగ్రత్తగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విధంగానే ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శించిన ఆయన, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందన్నారు. ప్రజల తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బీఎల్ఏ పూర్తి సమయం కేటాయించాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ, వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. బీఎల్ఏలకు అందజేసిన గుర్తింపు కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, వారి పనితీరు ఆధారంగానే పార్టీ గుర్తింపు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని తెలిపారు. "సర్" ప్రక్రియ పూర్తయ్యే వరకు వరుసగా నాలుగు సమావేశాలు నిర్వహించాలని



నిర్ణయించినట్లు వెల్లడించారు. తదుపరి సమీక్ష సమావేశాన్ని జూలై 6న నిర్వహించి పరిస్థితులను లోతుగా చర్చిస్తామని చెప్పారు. ప్రతి సమావేశానికి బీఎల్ఏలు, ఇంచార్జ్‌లు, గెలిచిన, ఓడిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్‌తో పాటు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా పరిగణిస్తోంది. ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు కొనసాగడం, అనర్హత పేరుతో తొలగింపులు జరగకుండా చూడడం, ప్రతి ఓటరుకి అవగాహన కల్పించడం వంటి అంశాలపై పార్టీ శ్రేణులకు జగ్గారెడ్డి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికలకు ముందే ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది.

# ఒకరికి ఒకే ఓటును అమలు చేయండి

## బోగస్ ఓట్లను మాత్రమే తొలగించాలి
## ఎన్నికల ప్రధానాధికారికి బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రత్యేక సవివర



ఓటరు జాబితా సవరణపై ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తోపాటు బీఆర్ఎస్ నాయకుడు కురువ విజయ్ సీఈవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 'ఒక వ్యక్తి ఒక ఓటు' సూత్రాన్ని కచ్చితంగా అమలు చేసి, ద్వంద్వ ఓటరు నమోదులను గుర్తించి తొలగించాలని బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘాన్ని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పునాదులను విధ్వంసం చేసేటటువంటిది.. రాజ్యాంగ స్ఫూర్తిని సర్వనాశనం చేసేటటువంటిది. పవిత్రమైన ఎన్నికల పక్రియను పూర్తిగా భ్రష్టు పట్టించే పక్రియ డూప్లికేట్ ఓటర్లు అని అన్నారు. ఈ బోగస్ ఓటర్లు, డూప్లికేట్‌ఓటర్ల వల్ల పవిత్రమైన ప్రజాస్వామ్య యుత ఎన్నికల పక్రియను సర్వనాశనం చేస్తున్నారో దాన్ని సరిదిద్దడం కోసమే మేం ముందుకొచ్చామని కేంద్ర ఎన్నికల సంఘం పలు మార్లు చెబుతూ ఎస్ఐఆర్ అనే పక్రియను మనముందుకు తీసుకొచ్చింది. కేసీఆర్, బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ఎస్ఐఆర్ పక్రియలో భాగస్వామ్యులవుతున్నారు. అయితే దీంట్లో కొలిక్కిరాని అందరూ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే.. బోగస్ ఓట్ల విషయంలో మేం గతంలో జూబ్లీహిల్స్ ఎన్నిక జరిగినప్పుడు చెప్పినం. నిన్న కూడా చెప్పినం. ఇవాళ కూడా చెప్తున్నం. వివిధ రాష్ట్రాల్లో వ్యక్తులకు సంబంధించిన డూప్లికేట్ ఓట్లను డిలీట్ చేసే మెకానిజం ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం దగ్గర లేదు. ఇది పూర్తిగా కూడా ఎస్ఐఆర్ పక్రియను నష్టపరిచేది.. భ్రష్టు పరిచేదే. ఈ విషయాన్ని కేసీఆర్ ఆదేశాల మేరకు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌కు బీఆర్ఎస్ తరపున మేం విజ్ఞప్తి చేశామన్నారు.

### తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం

# బోనాల పండుగ

మొదటిపేజీ తరువాయి..

సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో



బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ÷-టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్టతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరారు.
÷ఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

ఖమ్మం,జూన్24(ప్రజాజ్యోతి): రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967